యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★ RNI APTEL /2006/17980 Postal Regd.No. vsp-142/2012-2014

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక


CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY, REGD. NEWS PAPER

POST BO-X NO. : 2, OLD DAIRY FARM POST. ADRASHA NAGAR, VISAKHAPATNAM -530 040, ANDHRA PRADESH, INDIA. 9346960601, 9490266640. christavanaadu1@yahoo.co.in, christavanaadu@gmail.com & y_kanakaraju1@yahoo.co.in

Published from VISAKHAPATNAM సంపుటి : 8 సంచిక : 3 ఎడిటర్ : వై.కనకరాజు 2013 సెప్టెంబర్ 16-30 పేజీలు : 8 ₹ 5

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.
★ వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును
★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు


మరణం మానవునికి ...
మాధవునికి కాదు
- సత్యసాయి





మనం అడుక్కోడానికి చేయిచాపకూడదు. ఇవ్వడానికే చేయి చాపాలి
- సామ్యూల్ ఆర్. పట్టా, హైద్రాబాద్

ఒక మనిషిని వందేళ్లు గుర్తుంచుకోవాలంటే వందేళ్లు బ్రతకాల్సిన అవసరంలేదు. ఒక్కరోజు చాలు.
- రాజీవ్ కనకాల, విక్రమార్కుడు సినిమాలో





ప్రియమైన దేవుని వారలారా ! ప్రపంచ చరిత్రలో ప్రభువైన యేసుక్రీస్తు జననం , జీవనం , మరణం , పునరుత్థానం సంచలనాలే. నేడు శకపురుషుడు ఆనాడు పసిబాలుడైన యేసుక్రీస్తే మనందరి పరలోకపు తండ్రియైన దేవుని ముద్దుబిడ్డ. ఆయన క్రైస్తవ, క్రైస్తవేతరులను తన క్రీస్తు శకం ద్వారా శాసిస్తున్న దేవుని జనితైక కుమారుడు లేక అద్వితీయ కుమారుడు. ఆనాడు క్రీస్తు పుట్టుక అప్పటి తరం వారికి ఆశ్చర్యం కలిగించినట్లు, పాలకుల్ని గలిబిలికి లోనుచేసినట్లు బైబిలునందు చూస్తాం. నేటికిని క్రైస్తవలోకంలో ఒక తెగవారు ఆయనను బాలయేసుగానే గుర్తించుట లోక విధితము.. అది కడు శోచనీయం. క్రైస్తవుల్లో అత్యధికులకు ఈ విషయం బాధాకరంగా కన్పిస్తుంది.. అన్పిస్తుంది. బాలయేసుగా గుర్తిస్తూ ప్రభువును కొల్చువారు బైబిలును సంపూర్ణంగా ధ్యానించవలసిన అవుసరత ఎంతైనా ఉంది. ఆయన దేవుని ముద్దుబిడ్డగా లోకంలో జన్మించింది పెద్దైన తర్వాత చిందించవలసిన పరిశుద్ధ రక్తం కొరకే. ఆ రక్తమే మానవుల పాపపరిహారం కొరకై చిందించబడిన పరిశుద్ధ రక్తమని తెలియని క్రైస్తవులుండరు. కాబట్టి ఆయన బాలయేసుగా చేయని కార్యం యూదుల ఆచార నియమం ప్రకారం తన యవ్వన కాలమందు అనగా 30 సంవత్సరముల నిండిన తర్వాత చేసారని, లోకానికి విముక్తి కలిగించారని లేఖనాలను బట్టి చెప్తుంటాం. యవ్వన ప్రాయంలో యేసు చేసిన కార్యాలే నేడు లోకాన ఘనంగా ప్రకటింపబడుతున్నాయి. అందును బట్టియైనా బాలయేసునే నేటికిని కొలుచువారు ఆలోచించాలి. యేసు పుట్టిన దగ్గరనుండి మరణాన్ని జయించి తిరిగి లేచి చేసిన కార్యాలవరకును క్రైస్తవులందరూ ఘనపరుస్తూ ప్రకటించవలసినదే. బాలుడైన యేసునే కొలుస్తామనిగాని, యవ్వనస్థుడైన యేసు చేసిన క్రియల్నే తెలియజేస్తామని గాని, విభజించి బోధించువారెవరైనా లేఖనాల పట్ల అవగాహన లేనివారే. దేవుని ముద్దుబిడ్డగా యేసు లోకంలో జన్మించగానే జరిగిన కార్యాలను వివేచిస్తూ సాగుదాం...యేసు పుట్టుకకు ముందే దేవదూత మరియతో భయపడకుము దేవుని వలన నీవు కృప పొందితివి. 'ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అనుపేరు పెట్టుదువు. ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును.'

పై లేఖనం యేసు జననానికి ముందే తల్లియైన మరియకు దేవుడు తనదూత ద్వారా తెలియజేసినట్లు






NORTH EAST WEST SOUTH

## కుటుంబ పెన్షన్‌లో కీలక నిబంధన తొలగింపు

వితంతువులు కుటుంబ పెన్షన్‌ను పొందే విషయంలో ఉన్న ఓ కీలక నిబంధనను ప్రభుత్వం తొలగించింది. వితంతువు జీవన స్థితిని నిర్ధారించడానికి ఇద్దరు గజిటెడ్ అధికారుల ముందు ఆ వితంతువు వ్యక్తిగతంగా హాజరు కావాలన్న నిబంధనను కేంద్ర సిబ్బంది, పెన్షన్ల శాఖ తీసేసింది. పత్రం-14 ద్వారా దరఖాస్తు చేసుకోవాలనే విధానాన్ని వివిధ వర్గాల నుంచి వచ్చిన ఒత్తిడి మేరకు పక్కనబెట్టింది. గజిటెడ్ అధికారులు లేదా ప్రముఖ వ్యక్తుల ముందు హాజరుకావడం అనేది ఇబ్బందికరంగా ఉంటుందన్న విమర్శల్ని పరిగణనలోకి తీసుకుంది.

## ఇక ప్యాసింజర్ రైళ్లలోనూ తత్కాల్!



ఇప్పటి వరకూ ఎక్స్‌ప్రెస్ రైళ్లు రాజధాని, దురంతో వంటి ప్రత్యేక రైళ్లలో అందుబాటులో ఉన్న తత్కాల్ విధానాన్ని ఇక నుంచీ ప్యాసింజర్ రైళ్లలోనూ ప్రవేశపెట్టాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఇప్పటికే తత్కాల్ టిక్కెట్ల అమ్మకం ద్వారా ఏడాదికి రూ.980 కోట్లను ఆర్జిస్తున్న రైల్వే శాఖ.. తాజాగా ప్యాసింజర్ రైళ్ల ద్వారా కూడా ఆదాయాన్ని పెంచుకోవాలని కసరత్తు చేస్తోంది. స్లీపర్ క్లాస్ ఉన్న ప్యాసింజర్ రైళ్లు, సాధారణ ప్యాసింజర్‌లలోనూ ఈ విధానం అందుబాటులోకి రానుంది. ఈ రైళ్లలో రెండో తరగతి(కూర్చుని ప్రయాణించేందుకు సీటు)లోనూ తత్కాల్ ద్వారా సీటు పొందొచ్చు. ప్రస్తుతం ఏసీ రెండో తరగతి, ఏసీ మూడో తరగతి, స్లీపర్, ఏసీ ఎగ్జిక్యూటివ్, ఏసీ చైర్ కార్‌లలో తత్కాల్ విధానం అందుబాటులో ఉండగా.. వీటికి తోడు మొదటి తరగతి ఏసీ బోగీల్లోనూ ఈ విధానాన్ని అమలుచేయాలని రైల్వే శాఖ యోచిస్తోంది. మార్చి 31వ తేదీ నాటికి 60 శాతం భర్తీతో నడిచే ప్యాసింజర్ రైళ్ల రిజర్వేషన్ బోగీల్లో తత్కాల్ టిక్కెట్లు విక్రయించాలంటూ రైల్వే బోర్డు అదేశాలు జారీ చేసింది.

## నిరపాయకరమైన హెర్బల్ గుట్కా!

గుట్కాను ఇక మీరు ఎంత కావాలంటే అంత నమలవచ్చు... ఎందుకంటే ఆరోగ్యానికి హాని చేయని ఔషధగుణాలున్న హెర్బల్ గుట్కాను తయారు చేసినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. లక్నోలోని 'శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనా మండలి' (సీఎస్ఐఆర్)కి చెందిన శాస్త్రవేత్తలు విస్తృత పరిశోధనల అనంతరం దీనిని రూపొందించారు. సువాసన.... రుచి విషయంలో సాధారణ గుట్కాకు... ఈ హెర్బల్ గుట్కాకు తేడాను కనుక్కోవడం కష్టం. సాధారణ గుట్కాలాగే అనిపించే దీనిని నమలడం వల్ల దుష్పరిణామాలేవి ఉండవని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. సీఎస్ఐఆర్‌కు చెందిన రెండు ప్రయోగశాలల్లో ఈ మేరకు విస్తృత పరిశోధనలు జరిగాయి. 'వైద్య, సుగంధమొక్కల కేంద్రీయ సంస్థ'(సీఐఎంఏపీ), 'జాతీయ వృక్ష పరిశోధనా సంస్థ'లు సంయుక్తంగా పరిశోధనలు నిర్వహించి... వివిధ మొక్కల నుంచి సేకరించిన పదార్థాల నుంచి హెర్బల్ పొగాకును తయారుచేశారు. అంతేకాదు, ఓ వ్యసనంలా గుట్కాను నమిలేవారు ఆ దురలవాటును మానుకునేలా చేసే పదార్థం కూడా ఇందులో ఉన్నట్లు పేర్కొన్నారు.

## వైద్యుడు రాస్తేనే అమ్మాలి!

అలవాటుగా మారే ప్రమాదమున్న యాంటీ బయాటిక్స్, తదితర 46 రకాల ఔషధాల అమ్మకాన్ని నియంత్రిస్తూ కేంద్ర ప్రభుత్వం తాజాగా జారీ చేసిన నోటిఫికేషన్ వచ్చే ఏడాది మార్చి 1 నుంచి అమల్లోకి రానుంది. వాటిని నేరుగా మందుల షాపు వాళ్లు ప్రజలకు విక్రయించకూడదు. డాక్టర్ మందుల చీటీ ద్వారా సూచిస్తేనే ఇవ్వాలి. వాటి అమ్మకాలకు సంబంధించి వేరే రిజిస్టర్‌ను నమోదు చేయాలి. అందులోని ఎంట్రీలను మూడేళ్లపాటు పారేయకుండా ఉంచాలి. అలవాటుగా మారే ప్రమాదం ఉన్న మందుల మీద హెచ్చరిక గుర్తులు కూడా వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నోటిఫికేషన్లో ఆ విషయాన్ని ప్రస్తావించింది.

## చెక్కు బౌన్స్ అయిన చోటే కేసు విచారణ : సుప్రీంకోర్టు

దేశంలో చెక్కు బౌన్సు కేసుల విచారణకు సంబంధించి సుప్రీం కోర్టు ఒక రూలింగ్ ఇచ్చింది. నగదుగా మార్చుకోవడం కోసం చెక్కును డిపాజిట్ చేసిన ప్రాంతంలోనే కోర్టు.. ఆ కేసును విచారిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పి.సదాశివం, జస్టిస్ జగదీశ్ సింగ్ ఖేహార్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం స్పష్టంచేసింది.

### లోకోక్తి

➤ ఏ ప్రాణిని చంపకూడదు. ఆ ప్రాణిలోని దుర్గుణాన్ని మాత్రమే చంపాలి. అలాగే దుర్గుణాన్ని నిర్మూలిస్తే ప్రతి మనిషి మంచివాడే. -యోగివేమన.




నిజమేకదా! నాటినుండి నేటివరకే కాదు మరేనాటికైనా ఆయన దేవుని అద్వితీయ కుమారునిగానే లోకాన గుర్తించబడతారని క్రైస్తవులు తలంచుట తప్పుకాదు. మరియు బంధువురాలగు ఎలీసబెతు అను అమెకును గర్భము కలిగి ఉండగా ఒకనాడు మరియ ఆమెను దర్శించుటకు వెళ్ళెను.

**★ ఎలీసబెతు మరియ యొక్క వందన వచనము వినగానే ఆమె గర్భములో శిశువు గంతులు వేసెను... ఇదిగో నీ శుభవచనము నా చెవినిపడగానే నా గర్భములోని శిశువు 'ఆనందముతో' గంతులు వేసెను.**

పై వచనాల్లో మనకొక ఆశ్చర్యకర సంగతి ఆలోచిస్తే అవగతమవుతుంది. అదేదనగా **బిడ్డ కదలికలేవైనా తల్లి గుర్తించగలుగుట సహజమే. కాని ఆ బిడ్డ ఆనందంతో గెంతులు వేసిందా లేక విషాదంతో గెంతులు వేసిందా అని ఏ తల్లియు చెప్పలేదు.** బైబిల్లో నాడే ఆ విధంగా వ్రాయబడింది. అది ఇప్పటి మనతరం వారికి అమితాశ్చర్యం కలిగించాలి. గర్భస్థ శిశువుకు సుఖదు:ఖాల హావభావా లుంటాయని నేడున్న టెక్నాలజీ కనిపెట్టకపోతే మనకి ఇప్పటికిని ఈ విషయం తెలియకపోవును. కానీ బైబిలునందు ఆనాడే గర్భస్థ శిశువు ఆనందంతో గెంతులు వేసిందని వ్రాయబడింది. అందునుబట్టి 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తున్నాం. గర్భస్థ శిశువు సంగతి సర్వోన్నతుడైన దేవుడికి తెలుస్తుందని ఆస్తికులెవరైనా నమ్ముతారు. కాబట్టి దేవునికి తెలిసిన సంగతే తన కిష్టులైన ప్రవక్తలచే నాడలా వ్రాయించారు. అదే నేడు బైబిల్లో మనం చదువుతున్నాము. అందును బట్టి బైబిలు దేవుని ప్రేరణచే వ్రాయబడిన దైవ గ్రంథమని నమ్ముట ఆశీర్వాదకారణం కాగలదు. ఇటువంటి వెన్నో శాస్త్రీయ ఆధారాలను బైబిలుతో సరిపోలుస్తూ ఎందరో బైబిలు పండితులు లోకాన ప్రకటిస్తున్నారు.

అనాడు జరిగిన మరియొక సంఘటన....

**★ ఆ దినములలో సర్వలోకమునకు ప్రజాసంఖ్య వ్రాయవలెనని కైసరౌగుస్తు వలన ఆజ్ఞ ఆయెను..... జరిగిన మొదటి ప్రజాసంఖ్య.**

ఆనాటి జనాభా లెక్కలు ఎంతో సత్యమైనవని చరిత్రకారులు అభిప్రాయబడుతున్నారు. జనాభా లెక్కలన్నవి ఏనాటినుండో కలవని బైబిలు చెప్తూ చరిత్రను ప్రకటిస్తుంది. దాన్నిబట్టైనా బైబిలును నమ్మాలిగా! ఇలా ఆలోచిస్తే అటువంటివెన్నో సంగతులు మన ప్రభువైన యేసుక్రీస్తు దేవుని 'ముద్దు బిడ్డ'గా లోకాన జన్మించునపుడు జరిగినట్లు కనబడ్తాయి. వాటినీ చూద్దాం...

**★ ఆదేశములో కొందరు గొర్రెల కాపరులు పొలములో ఉండి రాత్రివేళ తమ మందను కాచుకొనుచుండగా..... దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీకు పుట్టియున్నాడు; ఈయన ప్రభువైన క్రీస్తు.**

పై లేఖనం ఆయనను క్రీస్తుగా అనగా అభిషిక్తునిగా తెలియజేస్తుంది.ఆయన పుట్టిన తోడనే అభిషేకించ బడినవారు. దేవుని కార్యాలు సంపూర్ణంగా నెరవేర్చుటకు దేవునిచే అభిషేకించబడి దైవ కుమారునిగా ఈ లోకానికి వచ్చినారన్న సత్యాన్ని తెలియజేస్తుంది ఆ వాక్యం. ఈ విషయం లూకా సువార్త రెండవ అధ్యాయం 8 మరియు 11 వచనాల్లో చూస్తాం. దేవుని 'ముద్దుబిడ్డ'ను గూర్చి పరలోక సైన్యము...

**★ సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు ఆయన కిష్టులైన మనందరికి భూమిమీద సమాధానమును కలుగు గాక అని దేవుని స్తోత్రము చేయుచుండెను.**

దేవుని దూతతో సహా పరలోక సైన్యమంతయు లోకానికి పై వాక్య భావాన్ని సంతోషంతో తెలియజేసారు. ఆయనవల్లే ఆయనకిష్టులైన మనుష్యులకు భూమిమీద సమాధానము కలుగుతుందని ప్రకటించబడింది. ఆనాడు అటువంటి వాగ్దానం పొంది నేడు ఆయన వారుగా పిలువబడుతున్న క్రైస్తవులెందరో భూమిపై సమాధానంతో జీవిస్తున్నారు. ప్రభువైన యేసుక్రీస్తును గూర్చియు ఆయన వలన మనుష్యులకు కలుగు 'రక్షణ' గూర్చియు ప్రకటిస్తున్నారు. ఆయనను నమ్మి అనుసరించువారికి సమాధానము వస్తుందంటే కారణం ఆయన సమాధాన కర్తయగు అధిపతి.ఈ విషయాన్ని యేసు పుట్టుకకు సుమారు 750 సం॥లకు పూర్వమే దేవుని ప్రవక్తయైన యెషయా ద్వారా లోకానికి దేవుడు తెలియజేసారు. పుట్టిన తర్వాత తన దూతనంపి లోకానికి సమాధానము ఆయనే ఇవ్వగలరని ప్రత్యక్షపరిచిందీ దేవుడే. యేసు జన్మించిన ఎనిమిదవ రోజునే భూమిపై సమాధానం పొందిన తొలిమానవుడు సుమెయోను. ఆనాటినుండి మొదలైన సమాధానమిచ్చు ప్రక్రియ నేటివరకే కాదుగాని యుగాంతం వరకు అప్రతిహతంగా కొనసాగుతుందని క్రైస్తవులు నమ్ముతూ ప్రకటిస్తున్నారు.

**★ యెరూషలేమునందు సుమెయోనను ఒక మనుష్యుడుండెను. అతడు నీతిమంతుడును భక్తిపరుడునైయుండి ఇశ్రాయేలు యొక్క ఆదరణ కొరకు కనిపెట్టువాడు. పరిశుద్ధాత్మ అతనిమీద ఉండెను. అతడు 'ప్రభువుయొక్క క్రీస్తుని' చూడక మునుపు మరణము పొందడని అతనికి పరిశుద్ధాత్మ చేత బయలుపరచబడి యుండెను; ఆత్మవశుడై అతడు దేవాలయములోకి వచ్చెను... తల్లిదండ్రులు శిశువైన యేసును దేవాలయములోకి తీసికొని వచ్చినప్పుడు అతడు తన చేతులలో ఆయనను ఎత్తికొని దేవుని స్తుతించుచు ఇట్లనెను – నాథా యిప్పుడు నీ మాట చొప్పున 'సమాధానముతో' నీ దాసుని పోనిచ్చుచున్నావు.**

శిశువైన యేసు లోకాన అవతరించుటకు గల కారణం సుమెయోనను ఆ మనుష్యునిచే దేవుడు బయల్పరచాడు. ఆ కారణమేమిటో కూడా చూద్దాం.

**★ అన్యజనులకు నిన్ను** (దేవునిని) **బయలుపరుచుటకు 'వెలుగుగాను' నీ ప్రజలైన ఇశ్రాయేలుకు 'మహిమగాను' నీవు సకల ప్రజలయెదుట సిద్ధపరచిన నీ రక్షణ నేను కన్నులార చూచితిని.**

ప్రభువైన యేసుక్రీస్తు విషయంలో ఆనాడు వ్రాయబడిన ఆ లేఖనం ఎంతగా నెరవేరిందో నేడు 'మనకన్నులకు' సుస్పష్టంగా కనబడుతుంది. లేఖనం ప్రకారం నేడు ఎందరో దుర్మార్గులు, ఫ్యాక్షనిస్టులు, హంతకులు, మరనేక రకాల నేరగాళ్లే గాక కష్టాలు, కన్నీళ్ళతో బ్రతికిన వాళ్లెందరో ప్రభువైన యేసుక్రీస్తుని నమ్మి, ఆయన మార్గాన్ని అనుసరిస్తూ లోకాన శాంతికాముకులుగాను, ఆయనిచ్చు సమాధానంతోను జీవిస్తున్నట్లు కనబడనిదెవ్వరికి? ఆలోచించండి!

మానవ మనస్సుల్ని అత్యధికంగా ప్రభావితం చేసి తనవైపు మరల్చుకొన్న మహావ్యక్తి.. దేవుని శక్తి యేసుక్రీస్తు. ఈ విషయాన్నే క్రైస్తవులు లోకానికి సువార్తగా తెలియజేస్తుంటారు.

ఆ రక్షణ సువార్త విన్నవారనేకులు క్రీస్తువారుగా మారుతున్నారు. తమ బ్రతుకులను చక్కదిద్దుకొనుటకు తమ హృదయాలను క్రీస్తుకు అంకితం చేస్తున్నారు. తమ మనస్సులను మార్చి సంతోష సమాధానాలను అనుగ్రహించిన యేసుక్రీస్తును ఆనందంతో మరి ఘనంగా ప్రకటిస్తున్నారు. అనేకులను ఆలోచింపజేస్తున్నారు.

దేవుని 'ముద్దుబిడ్డ'గా జన్మించిన యేసుని అప్పటి దినాల్లోనే దేవుడు మరనేక రకాలుగా ఘనపరిచి లోకం తెలుసుకొనుటకు వ్రాయించి ఉంచారు. ఆ రచనలే నేడు బైబిల్ రూపాన ప్రతి క్రైస్తవుని దగ్గర కనబడుతున్నాయి. యేసు జన్మించిన దేశానికి తూర్పుదేశాన ఉన్న జ్ఞానులు ఆయన గుర్తెరిగి, ఆయనను చూచుటకు వచ్చారని వ్రాయబడింది. వారు ఈ లోకపు జ్ఞానులు. యేసుక్రీస్తు దేవుని జ్ఞానమై యున్నారు. వారు ఈ లోకపు జ్ఞానులు కాబట్టే... యూదుల రాజు పుట్టాడని గ్రహించి యెరూషలేముకు వచ్చి...

**★ యూదులరాజుగా పుట్టినవాడెక్కడున్నాడు? తూర్పు దిక్కున మేము 'ఆయన నక్షత్రము చూచి' ఆయనను పూజింపవచ్చితిమని చెప్పిరి.**

ప్రియులారా జ్ఞానులు నక్షత్ర రాశులను అంచనా అయితే వేయగలిగారు గాని ఆయన ఎక్కడ పుట్టారో, ఎప్పుడు పుడతారోయని కచ్చితంగా తెలుసు కోలేకపోయారు. రాజుగా పుడ్తాడని మాత్రం గుర్తించ గలిగారు.రాజు ఎవరైనా రాజమహల్లోనే పుడ్తారనే అమాయకపు ఆలోచనతో రాజు వద్దకు వెళ్లి అడిగారు. **ఈ లోకజ్ఞానులు దేవుని సృష్టియైన నక్షత్రం సంగతి వివేచించగలిగారే గానీ సృష్టికర్తయైన దేవుని సంగతి వివేచించుటలో విఫలమైపోయినట్లు లేఖనాలు చెప్తున్నాయి.** నిజమే కదా నేడు కూడా లోకాన అలాగునే జరుగుతోంది. తుపాను హెచ్చరికలు, సునామీ హెచ్చరికలు, భూకంప సూచనలు, అగ్నిపర్వతాలు ఎగజిమ్ముటను వివేచిస్తూ జాగ్రత్తలు ప్రకటించుట చూస్తున్నాం. భవిష్యత్తు చెబుతామంటూ ఏవేవో చెప్పుకుంటూ తమ పబ్బం గడుపుకొనేవారిని మనమెరుగుదుము. సృష్టికి మూలమైన సృష్టికర్తను గూర్చి అత్యధికులు ఆలోచించినట్లు కనబడలేదన్నది సత్యదూరం కాదు. ఇటువంటి విషయాల్లో అనేకులు రాబోవు వాటిని ఎరుగుటకే అధికంగా ఆలోచిస్తారే గాని మూలాన్ని కచ్చితంగా అంచనా వేయకపోవుట నేడు మనం చూస్తున్నాం. ఆనాటి జ్ఞానులు కూడా రాజు పుట్టాడని నక్షత్రాన్ని బట్టి లెక్కలు గట్టారు. రాజులెవరైనా రాజమందిరాల్లోనే పుడ్తారనే అతి సామాన్యమైన ఆలోచనతో వెళ్లి రాజునడిగారు. యేసుపుట్టిన తరువాత జ్ఞానులు వచ్చి రాజునడిగిన వెంటనే రాజుతో పాటు యెరూషలేము వాసులందరును కలవరపడినట్లు లేఖనాల్లో చూస్తాం. రాజైన హేరోదు ప్రధాన యాజకులను, శాస్త్రులను పిలిచి క్రీస్తు అనబడిన యేసు ఎక్కడ పుట్టునని అడిగెను. అలాగునే జ్ఞానులను పిలిచి నక్షత్రం వారికి కనబడిన సమయం ఖచ్చితంగా తెలిసికొనెను. రాజైన హేరోదు తన రాజ్యాధికారం పోతుందేమోనని భయపడినట్లు మనం గ్రహించవచ్చు. ఎందుకంటే పుట్టిన శిశువు యూదుల రాజుగా పిలువబడ్డారు. యేసు పుట్టుకను గూర్చి ఇలా మనం ఆలోచిస్తున్న కొలదీ అనేక సంగతులు తెలుస్తుంటాయి. అందుకు దైవ జ్ఞానం గల బైబిలును నిత్యము పరిశోధించాలి.. ధ్యానించాలి. అట్టివారిని దేవుడు మహిమ పరుస్తు ఘనపరుస్తారు. అట్టి ఘనతకు పాత్రులవలంటే నిత్యం బైబిలు చదివి గ్రహించుట తప్పనిసరి. **మహా ఘనుడైన దేవుని సమస్తలోకంలోనున్న అందరికి సులువుగా తెలియజేయుటే బైబిలు ఘనత.** బైబిలును చదువుట చదువకపోవుట మీ ఇష్టం. ఇంకను కొన్ని సంగతులు చూస్తూ సాగుదాం. దేవుని 'ముద్దుబిడ్డ' 'పశువులపాక'లో పుట్టినట్లు అత్యధికులు నేటివరకు బోధిస్తూనే ఉన్నారు. లేఖనాలను జాగ్రత్తగా పరిశీలిస్తే ఆయన 'పశువుల పాక'లోపుట్టినట్లు కనబడదు. సత్రములో వారికి చోటులేనందున 'పశువులతొట్టె'లో యేసును పరుండబెట్టినట్లు వ్రాయబడింది. యేసు తల్లిదండ్రులు యెరూషలేముకు వచ్చినపుడు ఆమె ప్రసవదినాలు నిండినాయి అని వ్రాయబడింది. తొలిచూలు 'కుమారుని కని' అని వ్రాయబడింది. యెరూషలేములో మాత్రం కన్నారని గ్రహించవచ్చు. ఏదైనా కొత్త ఊరికి వెళ్లినవారు సత్రంలో (లాడ్జిలో) దిగుట కద్దు. ఆనాటి సత్రాలు మనుష్యులకేగాక వారి వాహనాలైన పశువులకు కూడా చోటుండునట్లు నిర్మించబడేవని లేఖనాన్ని బట్టి గ్రహించాలి. ఆ విధంగా పశువులకు ఏర్పాటు చేయబడ్డ దగ్గర బిడ్డను పరుండబెట్టినట్లు లేఖనాలు స్పష్టీకరిస్తున్నాయి. అందువల్ల **మన ప్రభువైన యేసుక్రీస్తు 'పశువులపాక'లో పుట్టలేదని, పరుండబెట్టుటకు పశువుల తొట్టెను యేసు తల్లిదండ్రులు వాడుకొన్నారని గ్రహించుట అవశ్యం.** ఆ తరువాత కొన్నాళ్లకు జ్ఞానులు శిశువును వెదకుతూ నక్షత్ర సహాయంతో ఇంటిలోనికి వచ్చి ప్రభువును ఘనపరిచినట్లు చూడగలం. వారర్పించిన కానుకలు చూస్తే 'బంగారము' గొప్పదనానికి రాజరికానికి గుర్తు. 'సాంబ్రాణి' ఆయన యాజకత్వానికి గుర్తు. 'బోళము' సర్వలోకుల పాప పరిహారానికై ఆయన చేయబోవు శిలువ మరణానికి, శ్రమలకు సాదృశ్యంగా కనబడుతుంది. పరలోకపు తండ్రియైన దేవుని ప్రణాళిక ఎంత కచ్చితత్వంతో ఉందో లేఖనాలను గ్రహిస్తుంటే తెలుస్తుంది. వివేచిస్తే అవి మన కన్నులకు ఆశ్చర్యం కలిగిస్తాయి. దేవుడు తన ప్రియ కుమారుని లోకానికి పంపుటలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నారో చూస్తేనే ఆశ్చర్యం అనిపిస్తుంది.

ప్రియులారా! దేవుడు యేసుని ఎలా లోకానికి పంపారో అలాగునే మనల్ని కూడా అనేక జాగ్రత్తలతో లోకానికి పంపారని, పుట్టబోవు మన తరువాత తరంవారందరిని పంపుతున్నారని గ్రహించుకుందాం. ఎందుకంటే **'సర్వలోకం'లో గల వారందరును ఆయనకు 'ముద్దుబిడ్డలే'** సుమా! ఆయనకు ఏ పక్షపాతము లేదని లేఖనం సాక్ష్యమిస్తుంది.

రాజైన హేరోదు 'ముద్దుబిడ్డ'యైన యేసును చంపించవలెనని వెదకుతున్న కారణాన దేవుడు తన దూతచే తల్లిదండ్రులతో సహా యేసును ఐగుప్తునకు పంపి రక్షించెనని చదువుతున్నాం. జ్ఞానులు చెప్పినట్లు హేరోదు రాజుకు యేసు కనబడకపోయినందువల్ల రెండు సంవత్సరములకు లోపు పిల్లలెందర్నో చంపించాడు. యేసు అక్కడ లేకపోవుట దేవుని సంకల్పం. ప్రభువైన యేసుక్రీస్తు దేవుని సంరక్షణలో ఉంటూ ఆయన 'ముద్దుబిడ్డ'గా జీవించి బాల్యం నుండి యవ్వనం వరకు తన తండ్రియు, మన తండ్రియునైన పరలోకపు దేవుని ప్రతీ సంకల్పాన్ని మానవుల పట్ల సంపూర్ణంగా నెరవేర్చినట్లు గ్రహిస్తున్నాం. అందువలనే ఆయన లోకంలో అందరికంటే ఉన్నతుడై నేడు లోకాన అందరిచే శకపురుషునిగా గుర్తించబడుటయే గాక అత్యధికులచే పూజింపబడుతున్నారు.

మనం, మన పిల్లలు ఆ విధంగానే దైవచిత్తానుసారంగా లేఖనాలను ఘనపరుస్తూ జీవిస్తే మన కుటుంబాలు ఆశీర్వదింపబడతాయనుటలో ఎటువంటి సందేహము ఉండరాదు. ఎందుకంటే ఇదే వివరణ మొదటిలో లూకా సువార్త 2:32లో వ్రాయబడినట్లు పరలోకపు తండ్రిని బయల్పరచుటకు యేసుక్రీస్తు వచ్చారు. దేవుని గూర్చి అంతవరకు ఉన్న లోకస్థుల ఆలోచనకు భిన్నంగా బయల్పరచారు. అద్వితీయ దేవుని గూర్చి ఆయన 'ముద్దుబిడ్డ'గా, అద్వితీయ కుమారునిగా వచ్చిన మన ప్రభువైన యేసు బయల్పరచినట్లు వేరెవ్వరు దేవుని లోకానికి బయల్పరచకపోవుట విశేషం. ఇందును గూర్చి ఒక లేఖనం అనాడే వ్రాయబడింది.

**★ సత్యవంతుడైన వానిని** (దేవునిని) **ఎరుగవలెనని దేవుని కుమారుడు** (యేసుక్రీస్తు) **వచ్చి మనకు వివేకమును గ్రహించియున్నాడని యెరుగుదుము. మనము దేవుని కుమారుడైన యేసుక్రీస్తునందున్న వారమై సత్యవంతుని యందున్నాము.**

**గమనిక :** 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచి సర్వ లోకులకు తండ్రియైన దేవుని, మన ప్రభువైన యేసుక్రీస్తుని అనేక నామాలతో వర్ణిస్తుంది. అందు ఉపమానాలుగా దేవుని సృష్టిలోగల వాటినే తీసుకుంటుంది. ఇతర మత గ్రంథాల జోలికిగాని అలాగే ఇతరుల విశ్వాసాల జోలికిగాని వెళ్లదు. ఇది ఎరుగక అనేకులు ఇతరుల విశ్వాసాలకు సంబంధించినవాటితో సరిపోల్చుతూ యేసుక్రీస్తుని గొప్పజేయజూస్తున్నారు. అందువల్ల అనేకచోట్ల వివాదాలు రేగుట మనకు తెలిసిందే. అలా బోధించుమని బైబిల్లో ఎక్కడా వ్రాయబడలేదు. అందుకారణం ప్రభువు అలా చెప్పలేదుగాబట్టి. ప్రభువు 'సువార్త' ప్రకటించేపని అప్పగించారు. 'సువార్త'ంటే ఏంటో బైబిల్లో వ్రాయబడింది. అది ఎరుగకే అట్టివారు తమ ఇష్టానుసారంగా, తమకిష్టమైనట్లు బోధిస్తూ వివాదాస్పదులౌతున్నారు. క్రైస్తవులకది తగదు సుమా!

## టిప్స్

❑ వేపాకులు ఎండబెట్టి కాల్చండి. ఆ బూడిదను మొక్కలపై చల్లండి. ఇలా వారానికోసారి చేస్తే మొక్కలకు కీటకాల బెడద ఉండదు.

❑ శిరోజాలు చిట్లిపోయి ఎండిపోయి కళావిహీనంగా ఉంటే రేగు ఆకులను మందార ఆకులతో కలిపి రుబ్బి తలకు పట్టించాలి. అరగంటాగి కుంకుడు లేదా శీకాయతో తలస్నానం చేయాలి. అప్పుడు చూడండి! మీ తలకట్టు ఎంత పట్టులా తయారౌతుందో!

❑ బాదంపప్పుని వేడినీటిలో ఓ పదినిమిషాలు నానబెడితే పొట్టు సులభంగా తీసేయొచ్చు.

❑ పచ్చి కొబ్బరి చిప్పలు లోపల కొద్దిగా నిమ్మరసం రాస్తుంటే వారం రోజుల వరకు నిల్వ ఉంటాయి.

❑ టమోటా వంటకాల్లో చిటికెడు పంచదార వేసి వండితే దాని అసలు రుచి బయట పడుతుంది.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

సంపుటి : 8 సంచిక : 3 2013 సెప్టెంబర్ 16-30

# కొత్తనేల... మంచి విత్తనం!



ప్రతి విద్యార్థికి స్కూలు జీవితమే భావిజీవితానికి సోపానం. బాల్యం నుంచి భావిజీవితానికి బీజం పడేదిప్పుడే. కొందరు కాలేజీలకు, ఇంకొందరు డిప్లొమా కోర్సులకు ఇలా ఎవరి సానుకూలతను బట్టి వారికి అనుకూలమయ్యే వాటిని ఎంచుకుంటారు. వాటిని కొనసాగించుటకు వారి తలిదండ్రుల ఆలోచనా విధానాలను బట్టి ముందుకెళ్తుంటారు. పిల్లల ఆలోచనలకు విలువిచ్చే కుటుంబీకులూ లేకపోలేదు. ఏదేమైనా పిల్లల భావిజీవితాలకు బంగారు బాటలు వేయాల్సింది ఇక్కడేనన్నది సాధారణంగా అందరూ ఎరిగిందే. విద్యార్థుల హృదయాలు ఆ సమయాల్లో ఓ క్రొత్తనేలగా మనం భావించాలి. మంచి విత్తనం విత్తాలి. విత్తనం వేసేటప్పుడు రైతు నేలపై ఎంతో శ్రద్ధ కన్బరుస్తాడు. లేకుంటే పంట దిగుబడిరాదు. అలాగే ప్రతి విద్యార్థి హృదయాన్ని ఓ కొత్తనేలగా భావించి మంచి విత్తనం వేయాలి. ఆ విత్తనానికి ఎరువుగా జీవితం ఎంతగొప్పదో తెలపాలి. మరలా రానిదీ జీవితమని చెప్పాలి. దీన్ని ఆనందంగా ఆహ్లాదంగా తోటి వారికెంతో సంతోషానందాలను కలిగించేదిగా మలచుకొనేట్లు తెలియజేయాలి. జీవితంలోగల ఒడిదుడుకులను ఎలా అధిగమించాలో నేర్పట విద్యార్థి దశనుంచే మొదలుపెట్టాలి. అందుకు సులువైన మార్గం ఆధ్యాత్మికతే. చిన్ననాట నుంచే దాన్ని అలవర్చాలి. ఇది బైబిలు ద్వారా ఈ లోకానికి దేవుడు తెలిపిన నిత్యసత్యం. దాన్నిననుసరించుట మేలే చేస్తుంది గాని ఎట్టిపరిస్థితిల్లోనూ కీడు చెయ్యదని ఘంటాపథంగా చెప్పొచ్చు. దేవుని మాట ఎంటో చదవండి...

★ **బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పుము. వాడు వృద్ధుడైనప్పుడును దానినుండి తొలగిపోడు. (సామె 22:6)**

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

వై.కె.

**గమనిక :** పాఠకులకు! మీ సలహాలు, ఆర్టికల్స్, ఉత్తరాలు, చెక్కులు మరియు డిడిలు పంపాల్సిన చిరునామా : పోస్ట్ బాక్స్ నెం. : 2, ఓల్డ్ డైరీ ఫారమ్ పోస్టు, ఆదర్శనగర్, విశాఖపట్నం- 40.

సం॥ చందా ₹ **200**. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9490266640, 9346960601 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు . అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

**CHRISTAVANAADU ON LINE A/C**
*Current Account No.* **: 13 96 111 00 00 00 52**
**Andhra Bank,** 1396 - Adarsha Nagar Branch, Visakha-530 040. **IFSC Code : ANDB0001396**

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

★ 'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

| బైబిల్ | × | సైన్స్ |
|---|---|---|
| దేవుని మాట | | శాస్త్రజ్ఞుల మాట |



బ్రదర్ వై.ఎల్. రవిరాజు
ఎడిటర్ పెద్ద కుమారుడు

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతంతా దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమేనని తెలియజెప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.**

**భూ**మ్మీద జీవం ఆవిర్భవించి నేటికి కొన్ని కోట్ల సంవత్సరాలైందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అలాగే మనిషి పుట్టి అనేక వేల సంవత్సరాలైందని చెబుతున్నారు. క్రైస్తవుల్లో కూడా కొందరు పండితులు మనిషి భూమ్మీద పుట్టి 6 వేల సంవత్సరాలైందని చెప్పుట మనం వింటున్నాం. అది ముమ్మాటికి అబద్ధం. ఆవిర్భవించి ఎన్నివేల సంవత్సరాలైనా మనిషి ప్రయాణం మాత్రం ఆగలేదు. మొదట పుట్టిన ఆదాము, హవ్వలనుండి నేడు పుట్టిన మనిషి వరకు ఒక చోటి నుండి మరోచోటికి ప్రయాణిస్తూనే ఉన్నారు. ఎందుకలా ప్రయాణిస్తున్నారని ఆలోచిస్తే ప్రారంభంలో దేవుడు పలికిన మాటకు నెరవేర్పే అది. ఆనాటినుండి నేటికీ మనిషి సాగిస్తున్న ప్రయాణం ఆగుట లేదు. ఆగదుకూడా. 'మీరు ఫలించి అభివృద్ధి పొంది విస్తరించండి' అన్న దేవుడు మాటకు నెరవేర్పే ఈ ప్రయాణం. ఇందునుబట్టి దేవుని మాట ఎంతైనా నమ్మదగినది, నిత్యమైనదనుట నిర్వివాదం. దేవుడు పలికిన మాటలో ఎంత అద్భుతం దాగివుందో ఓసారి చూద్దాం.

నేడు గొప్ప దేశాలుగా కీర్తించబడుతున్న వాటిని చూచి అనేకులు మురిసిపోతుండుట మనకు తెలిసిందే. ఆ దేశాలు అభివృద్ధి పథంలో నడుచుట చూచి మరికొన్ని దేశాలు ఓర్వలేకుండుటా వింటున్నాం. కాని ఆయా దేశాలు కొన్ని వేల సంవత్సరాల క్రితం మరుగున పడినవే సుమా! మనిషి సాగించిన ప్రయాణంలో కనుగొన్న దేశాలని మన పాఠ్యంశాల్లో చదువుకున్నాం. దేవుని మాట ప్రకారం మనిషి ప్రయాణించకపోతే ఆ దేశాలు కనుగొనబడేవా? లేదనే చెప్పాలి. ప్రయాణిస్తున్నందువల్లే నేడు అనేక దేశాలు వెలుగుచూచాయి. కాదనగలవారెవరు? అంతేకాకుండా మనిషి వేస్తున్న ప్రతీ అడుగులో ఎన్నో క్రొత్త సంగతులను లోకానికి చెపుతున్నాడు. మనుష్యావిర్భావం నుండి నేటి వరకు ప్రయాణం సాగిస్తూనే ఉన్నాడు. ఏనాటికీ ఆపడు కూడా. ఎందుకంటే అది దైవచిత్తం.

చూచారుగా! దేవుని మాట మనుష్యుల్లో ఎలా నెరవేరుతుందో. మనిషిలో కదలికలు లేనిచో వారిని శవంగా పరిగణిస్తారు. అందుకే పుట్టిన శిశువు విషయంలో కూడా కదలికల ద్వారానే జీవం ఉందో లేదోనని ధృవీకరిస్తున్నారు. ఇందును బట్టి కదలికలు ఉంటేనే జీవం ఉందని అర్థం. ఈ విశ్వంలో ప్రతిదానికి కదలికలు ఉన్నాయని మనకు తెలుసు. కదలికలు లేకపోతే జీవం లేనట్లేనని గ్రహించాలి. మనకు నివాసయోగ్యమైన భూమి నుండి మన కాళ్లక్రింద ఉన్న ఇసుక రేణువు వరకు జీవిం కలిగి ఉన్నాయని గమనించాలి. దేవుని మాటవల్ల ఏర్పడ్డ అవే మనకెంతో ఉపకరిస్తున్నాయి. మరి మనిషి కదలికలు? ఈ లోక విజ్ఞానం వైపా? లేకా దేవుని జ్ఞానం వైపా? మనిషి విజ్ఞానానికి కారణం ఈ సృష్టే. విజ్ఞానాన్ని సముపార్జించుకుంటున్న మనిషి సృష్టిని సృజించిన దేవుని జ్ఞానాన్ని, ఆయన ప్రేమను కనుగొనలేకుండుట ఎంతో బాధాకరం. మనిషి విజ్ఞానాన్నే గొప్పదిగా చూస్తున్నాడే గాని సమస్త సృష్టిని సృజించిన దేవుని జ్ఞానాన్ని కనుగొనుటకు ప్రయాణం చేయలేకపోతున్నాడు. చివరకు దేవునికే దూరమైపోతున్నాడు. ఇది సమంజసమా? పుట్టి సంవత్సరమైన బిడ్డ బుడిబుడి అడుగులు వేస్తూ నడుస్తుంటే తల్లిదండ్రులు చూచి ఎంత ఆనంద పడుతుంటారో చూస్తున్నాం. ఇంకా పూర్తిగా నడవకుండానే ఆ బిడ్డ పాదాలకు చెప్పులు, షూలు ఇలా ఎన్నో రకాల వస్తుసముదాయాన్ని సమకూర్చుతుంటారు. ఆ బిడ్డ ఎదుగుతున్నకొలది సైకిల్, బైక్, కారు ఇలా అనేక సౌకార్యలను ఎంతో ఇష్టంగా బిడ్డకు బహూకరిస్తుంటారు. ఆ తల్లిదండ్రులను ఆ బిడ్డ కొంతకాలానికి పట్టించుకోకపోతే ఎంత వేదన చెందుతారో మాటల్లో చెప్పలేనిది. ఈ భూమ్మీద ఒకరో, ఇద్దరో బిడ్డలు కలిగియున్న తల్లిదండ్రులే ఇంత వేదనకు గురియైతే.. అనేకమంది చూపిస్తున్న అవిధేయతకు దేవాది దేవుడు ఇంకెంత బాధపడతారో ఓసారి ఆలోచించండి. ఆ బాధను ఉహించగలమా? ఉహించే సామర్థ్యం మన మెదడుకు లేదు. ఆ బాధ వర్ణించలేము. దేవుడు తన మార్గంలో నడుస్తున్న బిడ్డలను చూచి ఎంత సంతోషపడతాడో, తన మార్గానికి వ్యతిరేకంగా నడుస్తున్నవారిని చూచి అంతకుమించి వేదన చెందుతారు. ఆ వేదనను తెలియజేయుటకే 2 వేల సంవత్సరాల క్రితం యేసుక్రీస్తు భూమ్మీదకు వచ్చారు. ఆయన ప్రయాణం దేవునిలో సాగించారు. ఆయన చూపిన మార్గం వలన ఆయన్ను శకపురుషునిగా లోకం గుర్తించింది. మనం పూజార్హునిగా పూజిస్తున్నాం. ఆయన దేవునిలో బలంగా ప్రయాణించింది కొంతకాలమే. తద్వారా ప్రపంచాన్ని శాసించే హక్కు యేసుక్రీస్తుకు దేవునివలన సంక్రమించిందని మనం ఘనంగా ప్రకటిస్తున్నాం.అందువల్ల ఆయన అడుగుజాడల్లో నడిచే వారికీ ఆ ఘనత సంప్రాప్తమగుట వివేచించు వారికి ఆశ్చర్యం కల్గించకమానదు. నేడు క్రీస్తు శకం క్రీస్తు పూర్వం అని చరిత్రను రెండుగా విభజించి చదువుకుంటున్నామంటే దానిక్కారణం మన ప్రభువైన యేసుక్రీస్తు దేవుని మార్గంలో నిస్వార్థంగా నడచుటే. ఆయనకే కాకుండా దేవుని మార్గంలో నడిచే ప్రతివారికి గుర్తింపు రావటం ఖాయం. అది దేవుని నుండి పొందే ఆశీర్వాదం కూడా.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్, వై.ఎల్. రవిరాజు ఫోన్ : 9985656511

***ఎందుకు?! :*** 'క్రైస్తవనాడు'లో హైందవపండితులు, ఇతరులు, సినిమావాళ్లు చెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆయా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు, సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయాల సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు ఇంత ఘనతిచ్చారు దేవుడు! అందుకు 'దేవునికి స్తోత్రము'.

*డి.డి లు / ఎం.ఓ లు పంపవలసిన చిరునామా :* **POST BOX NO. : 2, OLD DAIRY FARM POST ADARSHA NAGAR, VISAKHAPATNAM - 530 040.**
***Head Office :*** **Christavanaadu, 18-441/5, Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili, Old dairy farm (Po), Visakhapatnam - 530 040. Andhra Pradesh, India.**
9346960601, 9490266640
christavanaadu1@yahoo.co.in,christavanaadu@gmail.com / y_kanakaraju1@yahoo.co.in



# మానవ జ్ఞానానికి అందని దేవుని సృష్టి!

'విశ్వావిర్భావం నుంచి జీవారంభం' వరకు అంటే ఈ ప్రకృతి పుట్టింది మొదలు మనిషి పుట్టుక విధానం వరకు శాస్త్రవేత్తలు ఎన్నో పరిశోధనలు చేస్తూనే ఉన్నారు. భూమి తనచుట్టూ తాను తిరుగుట వల్ల 'ఒక రోజని', చంద్రుడు భూమిచుట్టూ తిరిగేందుకు 'నెల'ని, భూమి సూర్యునిచుట్టూ తిరిగే సమయాన్ని 'సంవత్సరంగా' లెక్కించి చెప్పారు. అంతేకాకుండా వినీలాకాశంలో ఎన్నో కోట్ల నక్షత్రాలు తిరుగుతూ ఉన్నాయని, అంతరిక్షంలో మనమూహించని ఎన్నో పరిణామాలు జరుగుతున్నాయని ఎప్పటికప్పుడు పరిశోధించి తెలుసుకుంటున్నారు. ఈ విశ్వం గురించి, ఈ విశ్వ ఆవిర్భావం గురించి మానవుని తపన యుగాలనాటిది. కేవలం ఈ విశ్వం గురించి కాకుండా భూమి అందున్న అనేక రకాల జీవాలను గూర్చి, అలాగే సముద్రాలు, అందు మనుగడ సాగిస్తున్న సకల జలచరాల్లో గల జాతులను గూర్చి అనేక ఆసక్తికరమైన విషయాలను కనిపెట్టారు.. ఇంకా కనిపెడుతున్నారు. చివరకి మనిషిని గురించి, మనిషి అవయవాల నిర్మాణం గురించి తెలుసుకోవడానికి ప్రయత్నించి ఎక్కువశాతం సఫలీకృతులయ్యారు. మరింత ఎరిగేందుకు శాస్త్రవేత్తలు అహర్నిశలు శ్రమిస్తున్నారు. వీటన్నింటిని గురించి ఈ రోజు మనం మన పాఠ్యపుస్తకాలైన జంతుశాస్త్రం, వృక్షశాస్త్రం, మానవ శాస్త్రం మొదలగువాటిలో చదివి తెలుసు కోగలుతున్నాం. సువిశాల విశ్వంలో ఓ భాగమైన ప్రకృతి నుంచి పుట్టినవే పైన తెలిపిన శాస్త్రాలన్నీ!

ఇలా వేలాది మంది శాస్త్రవేత్తలు, లక్షలకోట్ల రూపాయల వ్యయంతో ఎన్నో సంవత్సరాల తరబడి పరిశోధనలు ఈ ప్రకృతిపై చేస్తూనే ఉన్నారు. అలాంటి పరిశోధనలలో రెండింటిని ఉదాహరణలుగా మీ ముందుంచదలిచాను.

**ఒకటవదిగా** : ఈ విశ్వావిర్భావం ఎలా జరిగిందో తెలుసుకోవడానికి చేసిన ప్రయోగమే "బిగ్‌బ్యాంగ్" థియరీ. ఈ ప్రయోగం కొరకు 10,000 మంది శాస్త్రవేత్తలు, 40 వేల కోట్ల రూపాయలతో విశ్వావిర్భావం ఎలా జరిగిందన్న విషయాలను తెలుసుకొనుటకు ప్రయత్నిస్తున్నారు.

**రెండవదిగా :** 80 దేశాలకు చెందిన 2700 మంది శాస్త్రవేత్తల శ్రమ, పదేళ్ళ కాల వ్యవధి, సుమారు 65 కోట్ల డాలర్ల ఖర్చుతో ఏం కనిపెట్టారో చూస్తే సముద్రాలన్నీ గాలించి అందులో ఏకంగా 2,01,206 జాతుల జలచరాలు ఉన్నాయని లెక్కించారు.

ఇలా ఎంతో శ్రమతో, ఎన్నో కోట్ల వ్యయంతో విశ్వం పుట్టుక మొదలుకొని, జీవి పుట్టుక వరకు ఎన్నో పరిశోధించి, పరిశీలించి మన ఉహకందని విషయాలను చెప్పగలుగుతున్నదీ మనిషే! విశ్వంలో గల ఖగోళ వస్తువులను, ప్రకృతిని అందుగల జీవరాజులను ఎందుకు, ఎవరు, ఎలా సృష్టించారు? అన్నది తెలుసుకొనుట మనుష్యులకు అనేక రకాలుగా మేలు చేస్తుందన్నది విస్మరించారు. మనుష్యుల్లో సుఖశాంతులతో కూడిన జీవితాలకు ఆలంభనమైయ్యే ఆ నిఘూడ సంగతులను మాత్రం పరిశీలించే అవసరం ఆధ్యాత్మిక వాదుల్లో తప్ప వెరొకరిలో కానరాకుండుట కడుశోచనీయం.

మనిషి అప్పటికే ఎవరో సృష్టించిన వాటిని తెలుసుకోవటానికి ముందుకు వెళుతున్నాడే కాని, వాటిని ఎవరు సృష్టించారో, ఆ సృష్టికర్త ఎవరో అన్న విషయాలు ఆలోచించడంలో వెనుకబడిపోయారు. వాళ్లు పరిశీలించకుండా ప్రక్కనపెట్టిన విషయాన్ని మనం పరిశీలించి ముందుకు వెళదాం. అందుకు సమస్తాన్ని గూర్చి సంపూర్ణ వివరణిచ్చే బైబిలు గ్రంథాన్ని పరిశోధిస్తూ ధ్యానిద్దాం! ఈ విశ్వం, అందున్న ప్రకృతి ఎలా సృష్టించబడ్డాయని ఎవరినైనా ప్రశ్నిస్తే – ప్రకృతి దానికదే పుట్టిందనొకరు, ప్రకృతి సృష్టి వెనుక మహా ఆకర్షణ శక్తి ఉందని మరొకరు, 1500కోట్ల సంవత్సరాల క్రితం మహావిస్పోటనం కలిగి, గొప్ప శక్తి ఉద్భవించి దాని వలన ఈ విశ్వం కలిగిందని శాస్త్రవేత్తలు చెప్తారు. ఇలా ఎన్నో రకాల సమాధానాలు వస్తుంటాయి.

వాస్తవానికి ఈ మహా విశ్వం ఎలా ఆవిర్భవించిందన్న ప్రశ్నకు సమాధానం తెలుసుకునేముందు ఒక చిన్న ప్రశ్న – ఒక బండి నడపాలంటే దాన్ని నడిపే వ్యక్తి కావాలంటారా? అక్కర్లేదంటారా? కచ్చితంగా కావాలి. ఒక బండి నడుస్తుందంటే దాని నడిపే వ్యక్తి ఒకరున్నారని అర్థమవుతుంది. అదే విధంగా ఈ సువిశాలమైన విశ్వంకూడా నడుస్తుందంటే దాన్ని నడిపించే వ్యక్తి కూడా ఒకరున్నారని సులువుగా గ్రహించగలం. అంత గొప్ప వ్యక్తి, ఆయనకున్న శక్తి తెలుసుకోవలసిన అవసరం మనకు లేదాంటే కచ్చితంగా ఉందన్నదే ఆధ్యాత్మిక వాదుల వాదన.

**ఆదికాండం 1:1 : ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను.**

**యెషయా 42:5 : ఆకాశములను సృజించి వాటిని విశాలపరచి భూమిని అందులో పుట్టిన సమస్తమును పరచి దానిమీదనున్న జనులకు ప్రాణమును దానిలో నడుచు వారికి జీవాత్మను ఇచ్చుచున్న దేవుడైన యెహోవా...**

**కీర్తనలు 136:5 : తన జ్ఞానముచేత ఆయన ఆకాశమును కలుగజేసెను.**

**హెబ్రీ 11:3 : ప్రపంచములు దేవుని వాక్యము వలన నిర్మాణమైనవనియు...**

పై లేఖనాలను చూచినట్లయితే ఈ భూమిని, ఆకాశమును అందులో పుట్టిన సమస్తమును కలుగజేసింది దేవుడేనన్నది ఆధ్యాత్మికుల ప్రగాఢ విశ్వాసం. ఆ దేవుడే సర్వలోకులకు తండ్రియని ఆయన కుమారుడైన యేసుక్రీస్తు బయల్పరచారు. అందునుబట్టి దేవుని మనం తండ్రిగా పిలుస్తున్నాం. తద్వారా ఆయనకు బిడ్డలంగా ఈలోకంలో బ్రతుకుతున్నాం. ఆహా! మనల్ని బిడ్డలుగా పుట్టించి పోషిస్తున్న దేవుడెంత మంచివాడు.ఆ దేవాది దేవుడే విశ్వాన్ని ప్రకృతిని అందున్న జీవులను ఇలా ప్రతీదాన్నీ దేవుడు తన జ్ఞానం వలన సృష్టించారని మనం ఎరుగుతున్నాం. దేవుని నోట నుండి వచ్చిన ప్రతి మాట వలన ఈ ప్రకృతిలో అణువణువు పుట్టిందని లోకానికి చెబుతుంది బైబిలు. మనిషి దేవున్ని, దేవుని మాటలను ప్రక్కన పెట్టేశాడు. అందుక్కారణం దేవుని జ్ఞానాన్ని ఎరిగిన మనం ఆ జ్ఞానాన్ని అనేకులకు తెలియపరచకపోవుట నేమో! ఆలోచించండి. ఒక రైతు దుక్కిదున్ని విత్తనాలు వేస్తాడు, నీరు పోస్తాడు అంతే! కాని వాటిని మొలిపించి మన నోటికి ఆహారంగా అందిస్తున్నది మన పరమ తండ్రియగు దేవాది దేవుడే సుమా!

**హెబ్రీ 6:7 ఎట్లనగా, భూమి తన మీద తరచుగా కురుయు వర్షమును త్రాగి ఎవరికొరకు వ్యవసాయము చేయబడునో వారికనుకూలమైన పైరులను ఫలించుచు దేవుని ఆశీర్వచనము పొందును**

దేవుని మాటవలన భూమి మనుష్యులకు ఆహారానికి అవసరమయ్యే అన్నింటిని ఇస్తుందన్న పైమాట దేవునికి మనపై గల ప్రేమను తెలుపుతుంది. తద్వారా ప్రకృతిలో ఓ భాగమైన భూమి ఆయన ఆజ్ఞలను అతిక్రమించక శిరసావహిస్తుందని గ్రహించగలం. భూమే కాదు గాని సమస్త విశ్వం ఆయన ఆజ్ఞను అతిక్రమించుటలేదని బైబిల్లో మరికొన్ని చోట్ల చదువగలం. దేవుని వలన భూమి మనకోసం పైరులనే గాక పండ్లు, కూరగాయలు, జంతువుల వలన మాంసం, చేపలు మొదలగు వాటినెన్నో ఆహార వస్తువులుగా ఇసస్తూనే ఉంది. ఇవన్నీ మనకవసరమని మనం అడుగక మునుపే ఇస్తున్న దేవునికి మనపై ఉన్న ప్రేమను ఆలోచిస్తే...

**మత్తయి 6:8 : మీరు మీ తండ్రిని (దేవున్ని) అడుగక మునుపే మీకు అక్కరగా ఉన్నవేవో ఆయనకు తెలియును.**

ఆహా! దేవునికి మనపై ఉన్న ప్రేమెంత గొప్పది. అందుకు **'దేవునికి స్తోత్రము'.**

దేవుడు మనల్ని ప్రేమించి మనం అడగకమునుపే ప్రతీది మనకు ఇస్తున్నారని పై వాక్యము ద్వారా తెలుసుకోగలము.

మీకు ఎంతో ఆశ్చర్యం కలిగించే ఒక సంగతి చెబుతాను – ప్రపంచంలో మనుషులందరికి 6 నెలల పాటు సరపడేంత ఆక్సిజన్ (ప్రాణవాయువు) ఉత్పత్తి చేయాలంటే సుమారు 19 లక్షల కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనావేశారు. మనం నిత్యం పీల్చుకునే ఆక్సిజన్ కొరకు 6 నెలలకే ఇన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెడితే మనం జీవితాంతం బ్రతకాలంటే ఎంత ఖర్చు పెట్టారో మన ఊహకందని విషయం. కాని దేవుడు మనదగ్గర నుండి ఒక్కపైసా కూడా ఆశించకుండా మనం అడగకమునుపే చెట్లద్వారా ఆక్సిజన్‌ను సమస్త మానవాళికి ఉచితంగానే ఇస్తున్నారంటే దేవుడు మనల్ని ఎంతగా ప్రేమిస్తున్నారో అర్థంచేసుకోవాలి. గంటకు 240 కి.మీ. వేగంతో ప్రయానించే విమానాన్ని, 5 కిలోల బరువున్న పక్షి ఢీకొంటేనే విమానం తునాతునకలైపోతుంది. కాని ఎంతో పెద్ద గ్రహమైన భూమి సూర్యుని చుట్టూ తిరిగే కక్ష్యలో గల దూరాన్ని గంటకు అనేక వేల కి.మీ. వేగంతో 365రోజులలో 1 సెకను కూడా తేడా లేకుండా తిరుగుతుంది.

భూమి వేల కి.మీ. వేగంతో తిరుగుతున్నా మనకు ఏమీ తెలియట్లేదు.ఏమీ జరుగకుండా అంత ఖచ్చితంగా భూమిని త్రిప్పుతున్న కనిపించని ఆ మహాశక్తి ఎవరని ఎప్పుడైనా ఆలోచించారా? ఒక్క భూమినే కాదు సూర్య, చంద్ర, నక్షత్ర మండలాలతో సమస్త విశ్వాన్ని పరిభ్రమింపజేస్తూ, భూ వాతావరణమును మానవ నివాసయోగ్యమైదిగా ఉండేటట్లు నియంత్రిస్తూ, నిన్ను నన్నూ కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ఆ మహాశక్తే దేవాది దేవుడు. అందును బట్టి దేవునికి స్తోత్రాలు చెల్లిద్దాం.

దేవుని జ్ఞానంచేత, ఆయన నోటనుండి వచ్చే ప్రతీమాటవలన ఈ ప్రకృతిలో అణువణువు పుట్టిందని నిశ్శందేహంగా చెప్పవచ్చు. మరి అంత గొప్పవైన దేవుని మాటల సమ్మేళనమే ఈ రోజు క్రైస్తవుల చేతిలో ఉన్న "బైబిల్" అన్నది ఎందరికి తెలుసు? దేవుడు మనకు తెలియపరచాలి అనుకున్న తన మనసులోని మాటలను బైబిల్లో పొందుపరచారు. బైబిల్ ఎంత గొప్పదంటే భూత, వర్తమాన, భవిష్యత్తు కాలాలకు సరిపడే మహాజ్ఞానాన్ని తెలియజేసేటంతటిది. దేవుడు బైబిల్లో వాటిని లిఖింపజేసి, భద్రపరచి మనకిచ్చారు. జాన్‌గూటన్ బర్గ్ అనే శాస్త్రవేత్త అచ్చుయంత్రాన్ని, చైనా దేశస్తులు పేపరును కనిపెట్టిన తరువాత, తొలిసారిగా ముద్రించబడిన పుస్తకమే "బైబిల్". అంతే కాకుండా ప్రపంచంలో అత్యధికంగా అమ్ముడవుతున్న ఒకే ఒక పుస్తకం "బైబిల్" అని చెప్పుట ఎంతమాత్రము అతిశయోక్తికాదు. ఈ రోజు ఎంతో మంది గొప్పవాళ్ళకు, మహాత్ములకు బైబిల్ ఆదర్శంగా నిలిచింది. సైన్స్ అనేది లేనప్పుడే కొన్ని వేల సంవత్సరాల క్రితమే ప్రపంచ శాస్త్రవేత్తలకు, మేధావులకు అందని ఎన్నో ప్రకృతి ధర్మాలను, విశ్వరహస్యాలను, సృష్టి నియమాలను గురించి ప్రభోదించింది బైబిల్. అట్టి వాస్తవాలకు ఒకదానిని మాత్రమే మీముందుంచుతున్నాము.



బ్రదర్ ఎ. ప్రేమ్ కుమార్, శివలక్ష్మి, స్వర్ణరాజ్‌పాల్, ప్రభురాజ్‌పాల్

## నిత్యనివాసం



సహోదరి వివేకవతి. జో
విజయనగరం

పరలోకమే - నా పౌరసత్వమున్నదేశము - పవిత్రులుండునదె -
నా నిత్య నివాసము.
పరముజీవమునిచ్చు - పరమానందమొసగుదేశం -
నా నిత్య నివాసము.
పసిడి సౌధాల - ప్రదీప్తకాంతులున్నదేశం - నా నిత్య నివాసము.
పరిశుద్ధులైన వారుండుదేశం - క్రీస్తుతో కూడ నిత్య రాజ్యమ్ము
సేతురచట అదె - నా నిత్య నివాసము.
పరిశుద్ధ పట్టణం - నా దేశం - నూతన యెరుషలేం - నా నిత్య నివాసము
పట్టణ పునాదులు - పండ్రెండు ముత్యములతో కట్టబడిన నా దేశము - నా నిత్య నివాసము
ప్రభావము - ఘనత - మహిమ - నిత్యము - గొర్రెపిల్ల క్రీస్తుకే నంచు పొగడబడుచున్న దేశము -
నా నిత్యనివాసము
ఫలములున్నదేశం - అవి నిత్యజీవఫలములు - నిత్యముండునదె - నా నిత్యనివాసము
పరలోకమందున్న నా దేవుని మహిమ గలది నా దేశం - ధగ ధగ మెరియు రత్నములుండునదె -
నా నిత్యనివాసము
ప్రకాశించుటకు -సూర్యుడు చంద్రుడుండని దేశం గొర్రెపిల్ల దీపకాంతి నిత్యముండునచట అదె
- నా నిత్య నివాసము
ప్రభువులకు ప్రభువు - రాజులకు రాజు - సత్యవంతుడున్నదేశం - నా నిత్య నివాసము
ప్రభువే - ప్రకాశించుదేశం - యుగయుగములు - నిత్యముండునది నా దేశం
- నా నిత్య నివాసం.

క్రైస్తవులకు, సీనియర్ సిటిజన్స్‌కు రుణములపై ప్రత్యేక రాయితీ!

AMRUTHA VARSHINI

అమృత వర్షిణి మ్యాక్స్ లిమిటెడ్

సేవింగ్స్ & క్రెడిట్ సొసైటీ

మరిన్ని వివరములకు సంప్రదించండి.
ఫోన్ : 0891-6002999



డైరెక్టర్
సిహెచ్. ప్రభాకర్

అమృతవర్షిణి

మ్యూచువల్లీ ఎయిడెడ్ కో - ఆపరేటివ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

రిజిష్టర్డ్ నెం. AMC/VSP/DCO 2012/3008 ఫోన్ : 0891-6002999

- మెంబర్లుగా చేర్చుకోబడును.
- డిపాజిట్లు స్వీకరించబడును.
- డిపాజిట్లపై నెలసరి ఆదాయం/
- పెన్షన్ పొందవచ్చును.
- డిపాజిట్లపై, భూములపై, బంగారు ఆభరణములపై రుణాలు ఇవ్వబడును.

| కాలం | వడ్డీ (%) |
|---|---|
| 12 నెలలు | 12 % |
| 24 నెలలు | 13 % |
| 36 నెలలు | 13.5 % |
| 48 నెలలు | 14 % |
| 60 నెలలు | 15 % |

ఆఫీస్ : డోర్ నెం. 47-9-34, ELR విజన్ ఫ్లాట్ నెం. 102, మొదటి అంతస్తు, ద్వారకానగర్ 3వ లైను, విశాఖపట్నం - 530 016.

**మానవ జ్ఞానానికి అందని దేవుని సృష్టి**

**4పేజీ తరువాయి....**

నికోలస్ కోపర్నికస్ అన్న శాస్త్రవేత్త భూమి కదులుతుందని చెప్పాడు. అంతవరకు కదలదు అనుకునే వారు. భూమి అలా కదులుతూ సూర్యుని చుట్టూ తిరగడం వల్లనే కాలములు లెక్కించగలుగు తున్నాము. భూమి తిరుగుతుందని బైబిల్ ఎప్పుడు చెప్పిందో చూస్తే – క్రీస్తుకు పూర్వమే వ్రాయబడినట్లు చెప్పబడుతున్న యోబు గ్రంథం 9:6 లో గల మాటను చదవండి. **భూమిని దాని స్థలములో నుండి కదిలించువాడను నేనే.**

అనగా భూమి కదులుతుందనే కదా. అలాగే క్రీ.పూ. వ్రాయబడిన బైబిల్లో గల కీర్తనల గ్రంథం 74:17లో భూమి సూర్యుని చుట్టూ తిరగటం వలనే కాలములు మారుతున్నాయి అని చదువగలం. ఇలా ఎన్నో పరిశోధనల గురించి వాటికన్నా ముందే ఎన్నో సంవత్సరాల క్రితమే బైబిల్‌లో గల లేఖనాలు ఆశ్చర్యం కల్గించకమానవు. అంటే బైబిల్ ఎంత గొప్ప గ్రంథమో ఆలోచించండి.

అంతే కాకుండా ఈ రోజు మానవ ఆకార నిర్మాణం కూడా అద్భుతం అని ప్రపంచం అంటుంది. మరి దీని వెనుక ఎవరు ఉన్నారు అన్న పరమార్థాన్ని బైబిల్ నందే చదివి గ్రహిద్దాం.

**ఆదికాండం 2:7 : దేవుడైన యెహోవా నేలమట్టితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను.**

**యోహాను 1:13 : వారు దేవునివలన పుట్టిన వారేగాని, రక్తమువలననైనను, శరీరేచ్ఛవలననైనను మానుషేచ్ఛవలననైనను పుట్టినవారు కారు.**

చివరికి మన శరీర నిర్మాణం వెనుక కూడా సృష్టికర్త అయిన దేవుడే ఉన్నాడు. ప్రతి వారి పుట్టుక వెనుక పరమాత్ముని హస్తమున్నదని మనిషి గ్రహించాలి. అంతే కాకుండా ప్రతి జన్మకు పరమార్థమున్నదని, దేవుని దయాసంకల్పం చొప్పునే, పరలోకపు తండ్రి అభీష్టతను నెరవేర్చుట కొరకు మాత్రమే ప్రతి ఒక్కరూ ఈ భూమి మీద జన్మించారని ఎరిగి ఇకనైనా దేవుని అంతర్యాన్ని ఉద్దేశ్యాలను నెరవేరుస్తారని ఆశిస్తున్నాను.

ఈ మధ్యకాలంలో మనకు బాగా వినపడుతున్న వార్త "యుగాంతం" అవుతుందని. అది 21 డిసెంబర్ 2012లో వస్తుందని. సర్వమానవాళి విశ్వంతో పాటుగా వినాశనానికి గురికాబోతున్నదని. అంతం జరుగుతుందని. ఐన్‌స్టీన్, నోస్ట్రడామస్ మొదలగు శాస్త్రవేత్తలు జ్యోతిష్యులు చెప్పారని. ఈ మాటను నమ్మి మీడియాలోను, పేపర్లలోనూ ప్రకటించుట ఎక్కువైపోతుంది. దాన్ని విన్న ప్రపంచం దిగ్భ్రాంతికి లోనై అనేక తర్జన భర్జనలు జరుపుట తెలిసిందే. మరి ఈ యుగాంతం గురించి, భవిష్యత్తు గురించి సృష్టికర్త ఏం వ్రాయించారో చదవండి..

**సొామెతలు 20:24 : తనకు సంభవింపబోవునది యొకడెట్లు తెలిసికొనగలడు?**

**ప్రసంగి 8:7 : సంభవింపబోవునది నరులకు తెలియదు. అది ఏలాగు సంభవించునో వారికి తెలియజేయువారెవరు?**

పై వాక్యానుసారంగా మనిషి మరుక్షణం తనకు ఏం సంభవిస్తుందో తానే తెలుసుకోలేని స్థితిలో ఉన్నాడు. అలాంటిది ఎప్పుడో రాబోయే యుగాంతం గురించి ఎలా చెప్పగలుగుతాడు? చెప్పలేడు. కాలాన్ని ప్రకృతిని కలిగించిన దేవుడే ఈ విశ్వవినాశనం ఎప్పుడు సంభవించునో తెలిసినవారు. అది ఆయన చెప్పరని బైబిలు చెబుతుంది. అంతేకాని మనిషికి ఎంత మాత్రం తెలియదు. మరి ఇటువంటి సందర్భం గురించి 2 వేల సం.ల క్రితం ఓ మహానుభావుడు ఏం చెప్పారో చూడండి..

**అ. కా. 1:7 కాలములను సమయములను తండ్రి తన స్వాధీనమందుంచు కొనియున్నాడు. వాటిని తెలుసుకొనుట మీపని కాదు.**

2వేల సం.ల క్రితం భూమిమీద సశరీరునిగా జన్మించిన ఓ మహానుభావుని మాటిది. ఆయన ఈ లోకంలో ఉన్నప్పుడు భోగభాగ్యాలను ఆశించలేదు. అలాగే సంసార సుఖాలను అనుభవించాలనీ భావించలేదు. కాని ప్రజలను దేవుని చెంతకు చేర్చగలిగే దైవజ్ఞానాన్ని అందించుటలో చివరకు తన ప్రాణాన్నే సమర్పించారు. చరిత్రకే తన శకం ద్వారా ఆధారభూతుడయ్యారు. సర్వలోకులచే శకపురుషునిగా గుర్తించబడ్డారు. ప్రపంచ చరిత్రను తన పేరున క్రీస్తు శకంగా విభజించి లెక్కింపజేసుకుంటున్న మహాను భావుడాయన. అంతే కాదు మరణించి మూడవ దినమున మరణాన్ని జయించి సమాధి గెలిచి తిరిగిలేచారు. ఆ మహానుభావుడే "యేసుక్రీస్తు". దేవుని ప్రియకుమారుడైన యేసుక్రీస్తే కాలాలు, సమయాలు, దేవుని ఆధీనంలో ఉన్నాయన్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో అది కేవలం దేవునికే తెలుసని కచ్చితంగా చెప్పినప్పుడు యుగ సమాప్తి గురించి మనిషి ఎలా చెప్పగలడు?

కాబట్టి మనిషి బుర్రలో నుంచి వచ్చిన మానవ జ్ఞానాన్ని ప్రక్కనపెట్టి ఇకనైనా బైబిల్ చెంతకు వచ్చి చదివి గ్రహించాల్సిన అవసరత లోకానికి ఎంతైనా ఉంది. ఇప్పటివరకు వ్రాయబడిన శాస్త్రానికి సంబంధించిన అంశాలన్నీ కూడా ఈ విశ్వం ఎలా కలిగింది. దానిని కలిగించిన దేవాదిదేవుడు ఎంత గొప్పవారోనని తెలుపుటకు చేసిన చిన్ని ప్రయత్నం మాత్రమే! దేవుని ఔన్నత్యాన్ని చాటిచెప్పే అనేక సంగతులను యేసుక్రీస్తు భూమిపై జీవించిన కాలంలో సమాజానికి తెలియజేసారు. అవన్నీ నేడు బైబిల్ అనే పరిశుద్ధ గ్రంథంగా క్రైస్తవులమైన మన చేతిలో ఉందన్నది గుర్తించండి. చదివి ధ్యానించండి. అనేకులకు తెలియపర్చండి. సమాజం బైబిల్‌ను ఒక మత గ్రంథంగా, ఒక మత పుస్తకంగా మాత్రమే చూస్తుంది. కాని బైబిల్ మత గ్రంథం కాదని, క్రైస్తవ్యం ఒక మతం కాదనిచెప్పాల్సిన బాధ్యత క్రైస్తవులైన వారందరిపై ఉందని ఎరగండి. క్రైస్తవ్యం అనేది దేవుని దగ్గరకు చేరే మార్గం.

మనిషి కలిగించిన శాస్త్రం మీద మాత్రమే ఆధారపడుట కంటే మన తండ్రి అయిన దేవుని దివ్యజ్ఞానమైన బైబిలుమీద ఆధారపడుట శ్రేష్ఠము. మనపై ఆయనకున్న ప్రేమను యెరిగి మన తండ్రియైన దేవాది దేవుని చెంతకు వస్తారనేదే మా ఆకాంక్ష.

# ప్రభువు చేయమన్నదొకటి! వీరు చేస్తున్నదొకటి!!

యేసుక్రీస్తు తన వారికి చేయమన్న పని సువార్త ప్రకటించుటని బైబిలు స్పష్టీకరిస్తుంది. అది గ్రహించక అనేకులు సాతాను తంత్రాలకు పడిపోయినవారుగా లోకాన కనబడుతున్నారు. ప్రభువు సర్వలోకానికి సువార్త ప్రకటించమని చెబితే అది మరచి, లేఖనాలను సరిగ్గా గ్రహించక సాతాను తంత్రాలకు పడిపోయినవారు తమ ధనాన్ని అనేక రకాలుగా దుర్వినియోగపరుస్తున్నారు. సర్వలోకానికి "సువార్త" ప్రకటించమన్నారే గాని, సర్వలోకంలో తన కొరకు ఆలయాలు కట్టించమనలేదు. పాటలు పాడమనలేదు. ప్రార్థన చేయమనలేదు. మొదటిది సువార్తే తర్వాతే ఇవన్నీ. అవేవీ మానవ మనసుల్ని మార్చలేవని గ్రహించండి. 'సువార్తే హృదయాంతరాల్లోకి చొచ్చుకుపోయి ఎవర్నైనా దేవునివైపు నడిపించగలదు'. అందువల్ల మీకు దేవుడిచ్చిన సొమ్మును మందిర రూపాన రాళ్లపాలు చేయకండి. అలా చేయువారెవరైనా లేఖనాలను సరిగా గ్రహించనివారే! కోట్లాది రూపాయలు ఒకే చోట రాళ్లపాలు చేయమని దేవుడు చెప్పడని గ్రహించండి. అదే డబ్బుతో అనేక ప్రాంతాల్లో క్రీస్తునెరగనివారికి క్రీస్తుని గూర్చి తెలియపరచవచ్చని గ్రహించండి. దేవాలయాలు నిర్మించువారు దేవుని రాజ్యసువార్తకు హద్దులు నిర్మించేస్తున్నారని గుర్తెరగాలి. సువార్తకు హద్దులు నియమించుటకు ఎవరికి అధికారం ఉంది? ఆలోచించండి! ఇటువంటి నిర్మాణాల వల్ల ఎందరో పాస్టర్లు ధనవంతులై క్రీస్తుకు దూరమవుతున్నారని లోకం కోడైకూస్తోంది. వారికి అలా కూడిన వెంటనే తమ పాత స్థితిని మరచి, మరొక దాతకై లోకాన వెదకుతూ ఆ వెదకులాటలో తలమునకలై పోతున్నారని తెలుస్తోంది. అక్కడ నుండే భ్రష్టత్వం వారికి సంభవించిందని స్పష్టంగా అటువంటి వారిని చూస్తే తెలుస్తుంది. అట్టి వారు ధనానికిచ్చిన ప్రాముఖ్యత క్రీస్తునెరుగుటకు, ప్రకటించుటకు ఇచ్చుట లేదని అనేక ప్రాంత క్రైస్తవులెందరో సాక్ష్యమిస్తున్నారు. కాబట్టి క్రైస్తవ ధనవంతులారా మీరేమి చేయుచున్నారో చూచుకోండి!

**లోకుల / విశ్వాసుల మాట....**
**అవునా? కాదా?**

# పేరుకే గొప్పోళ్లు!

**అనేకుల బోధల్లో దేవుని పిల్లలమని, రాజులమని, యాజకులమని ఇంకా అనేక రకాలుగా గొప్పోళ్లమని చెప్తుంటారు. కానీ వారి బ్రతుకుల్లో అందుకు తగ్గ విలువలను కన్పరచరు. నోరు విప్పితే చాలు బీద అరుపులే. సహకరించే వారి దగ్గరైతే మరీను. మీరు సహకరించకపోతే మాకు బ్రతుకే లేదంటారు. మొత్తానికి ఎలాగోలా వారిని బుట్టలో పడేసి తమ పబ్బం గడుపుకుంటారు. దేవునిలో అలాంటి వారు దౌర్భాగ్యులే. మీరా లిస్టులో ఉన్నారేమో సరిచూచుకోండి. అట్టివారు పేరుకే గొప్పోళ్లు! దేవుని దృష్టిలో నిరంతరం ముష్టోళ్లే!**

**టిప్స్**

- నిమ్మచెక్కను మిక్సీలో వేసి మెత్తగా చేసి దానికి కొద్దిగా తేనె, ముల్తానీ మట్టి, కాసిని నీళ్లు చేర్చి ముఖం, మెడ, చేతులకు రాసి అది ఆరాక గోరువెచ్చటి నీళ్లతో కడిగితే చర్మం మీద మృతకణాలు తొలగిపోయి కాంతిమంతంగా తయారవుతుంది.
- కోడిగుడ్లని పగలకొట్టి పాత్రలో వేసే ముందు ఆ పాత్రని కడగడం మర్చిపోవద్దు. దీని వల్ల వాటిని శుభ్రపరచడం తేలిక.

# అధ్యక్షుడు, సంఘపెద్ద, సంఘ నాయకులు ఏ పేరేతైనేం... ఇలా ఉండరాదు!

- ❑ సంఘ సొమ్ములు దొంగలెక్కలతో, కమీషన్లతో దోచుకొనువారిగా ❑ ఇద్దరు ముగ్గురు పెళ్లాలు గలవారిగా
- ❑ మోసగాళ్లుగా, బైబిలు జ్ఞానమెరుగనివారుగా ❑ బైబిల్లో గల విషయాలెరుగని పిల్లలు గలవారిగా
- ❑ లోకస్థులు తమ బతుకులను ఎరుగకున్నా...కనీసం ఉంటున్న వీధిలోనైనా మంచి సాక్ష్యంలేకున్నవారిగా
- ❑ 'కుటుంబం' దేవునిలో సాక్షులుగా కనబడని విధంగా ❑ మా బతుకులు ఇలా బతుకుతున్నాం అని లోకానికి నిర్భయంగా చెప్పలేనివారిగా
- ❑ మన ప్రభువైన యేసుక్రీస్తు వారిని తమ పరిధిలోనున్న వారికైనా ప్రకటింపనివారుగా

**పైకోవకు చెందినవారు ఎలా ఉండాలన్నదానిగూర్చి అనేక సంగతులు దేవుని వాక్యంలో చూడగలం. బైబిల్లో వాటిని చదివి గ్రహించి ఎరుగుటే ఆశీర్వాదం. దేవుని తీర్పు వాక్యాన్ని బట్టియే ఉంటుంది. తీర్పులోనికి అట్టివారు రాకూడదన్న కోరికే ఈ వివరణ. అందరూ దేవుని వాక్యంలో తమ బ్రతుకులను సరిచేసుకొని తీర్చిదిద్దుకోవాలన్నదే వాక్యప్రేమికుల ఆకాంక్ష. దాన్నే క్రైస్తవనాడు మరోసారి ఈ విధాన గుర్తుచేస్తోంది.**



## చాకిరేవు



-ఎడిటర్

**టి.వి.ల్లో ఘనమైన(?) బోధలు! లోకంలో సాక్ష్యంలేని బ్రతుకులు**

**ఇది అనేక మంది బోధకుల ప్రస్తుత పరిస్థితి** (వారి తప్పుడు బోధలు, సాక్ష్యాలు వీలునుబట్టి ఇస్తాం.)

# టి.వి. బోధకుల దాడిలో..! విశ్వాసులు ఎదిగేదెప్పుడు?!

క్రైస్తవ విశ్వాసాన్ని గూర్చి బలపర్చే చానళ్లు తెలుగులో ఉండుట సంతోషమే! బోధకులూ ఎక్కువౌతున్నారు. ఇదీ సంతోషించదగ్గదే!! కాని విశ్వాసుల్ని 'డబ్బులడక్కుండా' బోధించేవారున్నారా?! అంటే లేరనే చెప్పాలి. వీరు బోధిస్తారట. అదీ వీరికి నచ్చినట్లు. వీరికి మాత్రం స్పాన్సర్ విశ్వాసులు చెయ్యాలట. ఇదేం చోద్యం. స్పాన్సర్‌షిప్ ఏమైనా తక్కువా అంటే కానేకాదు. ప్రతీప్రోగ్రాం వేల రూపాయాల్లోనే ఉంటుంది. విశ్వాసుల్లో అంత డబ్బుపెట్టగలిగినవారు, లేనివారూ ఉంటారుగా. ఉన్నవారు పెట్టగలరు. మరి లేనివారి సంగతో? లేకపోతే మానేస్తారు. అమాత్రానికే ఇలా వ్రాయాలా అని మీలో కొందరనుకోవచ్చు. అలా భావించేవారు గమనించాల్సింది ఒకటుంది. టి.వి.లో ఆయా బోధకులు స్పాన్సర్‌షిప్‌ను గూర్చి చెబుతున్నప్పుడు ప్రభువు మిమ్మును ప్రేరేపిస్తే అనో లేక ప్రేరేపించిన కొలదీ అంటుంటారు. ఇది చాలా ఆసంబద్ధమైన సంగతి. స్పాన్సర్ చేయలేని బీద విశ్వాసుల మనోభావాలు ఈ విషయంలో ఎంతో దెబ్బతింటున్నాయన్న చర్చలు వీరికి వినపడట్లేదా లేక వీరు వినపడనట్లు చెవులు మూసుకుంటున్నారా? ఆలోచించాలి. బీదలు ఇవ్వలేకపోతే వారిని ప్రభువు ప్రేరేపించనట్లా? టి.వి.లో కన్పడే ప్రతి బోధకుడు అంతో ఇంతో 'ఈ లోకంలో' సమకూర్చున్నవారే! కాదనగలవారెవ్వరు? వీళ్లేమో కూర్చుకుంటారు. టి.వి.లో వీళ్లను వీళ్లు హైలెట్ చేసుకుంటుంటారు. వీరి ప్రోగ్రాంలను మాత్రం ఇతరులు స్పాన్సర్ చెయ్యాలనుట ఏం భావ్యం? సాధారణంగా అందరు టి.వి.బోధకులు లోకంలో 'స్థిరపడిన' పాస్టర్లులేక మినిస్ట్రీల అధిపతులే. వీరిచే నడిపింపబడే విశ్వాసులుంటారుగా.. వాళ్లివ్వరా? ఇస్తారు. వీళ్లకేమో అవీకావాలి, ఇవీ కావాలి. ఏదీ వదలం అన్న చందాన వీరి ఆలోచనలుంటాయి. కొందరు టి.వి. బోధకులైతే బీదవాడు స్పాన్సర్ చేసాడు ఆశీర్వదించబడ్డాడు. నిరుద్యోగి స్పాన్సర్ చేసాడు ఉద్యోగం వచ్చిందని చెప్తుంటారు. విశ్వాసులూ! అలా వారు చెప్పే మోసకరమైన మాటలను నమ్మకండి. ఇలా చాలా చవుకబారు కబుర్లు చెప్తూ ఎందరో అమాయకులను ప్రలోభపెడ్తున్నారని అనేక ప్రాంత కాపర్లు వాపోతున్నారు. మా విశ్వాసులు వీళ్లకు పంపించేస్తున్నారు. అందువల్ల సంఘాల్లో కానుకలు తగ్గిపోతున్నాయి. తద్వారా మా సేవ కుంటుబడుతుందని వేదన కూడా చెందుతున్నారన్న చర్చలు ఆంధ్రా అంతటా జరుగుతున్నాయి. టి.వి.బోధకుల మాటల్లో అనేక చోద్యాలు కన్పడుతుంటాయి. అవెలా ఉంటాయంటే... మా సంఘానికి వచ్చి కానుకిస్తానని, ప్రోగ్రాంని స్పాన్సర్ చేస్తానని ప్రార్థిస్తే ఉద్యోగం వచ్చిందని చెప్తుంటారు. యేసుని ప్రార్థిస్తే ఉద్యోగం వచ్చిందని మాత్రం చెప్పరు. ఇలా ఉంటాయి అత్యాశాపరుల ధుర్భోధలు. మీరు ఇప్పటికెన్నిసార్లో వినే ఉంటారు. వీరి ఆధ్వర్యంలో నడిపింపబడే సంఘం పేరునే ప్రఖ్యాతిపరచుటకు సాయశక్తులా ప్రయత్నిస్తుంటారు. అంతే గాని అందర్ని నడిపే దేవుడే గొప్పవారని చెప్పుట, దేవునివైపు వ్యక్తుల్ని తిప్పుట కన్పడట్లే! విశ్వాసులను దేవునిని మాత్రమే ఘనపర్చువారిగా మార్చేదెప్పుడు? ఆలోచించాలి. ప్రసంగం అరగంట. అందులో అత్యధిక సమయం వీరిని గూర్చి, వీరి ప్రజ్ఞాపాటవాల్ని గూర్చి చెప్పుటకే అధిక సమయం కేటాయించుట చూస్తున్నాం. ఇక మిగిలిన ఆ కొంత సమయం కూడా లోకచర్చలతో కూడిన కథలు, కథనాలు, పనికిమాలిన ఉపమానాలు నిండుకొని వాక్యాన్ని వెనక్కి నెట్టివేయుట కూడా చూస్తున్నాం. ఇది దేవునిలో భ్రష్టత్వం. అందరూ అలాగని కాదుగాని కొందరు టి.వి. బోధకులు వాక్యానికి ప్రాముఖ్యతనిస్తూ చెబుతున్నారు. ఇది హర్షించదగిన పరిణామం. ఈ మంచి చెడులను బేరీజు వేస్తూ దేవునిలో ఎదుగుటకు వ్యక్తుల్లోనైనా, విశ్వాసుల్లోనైనా ఎందరికి లేఖనావగాహనుంటుంది. అనేకమందిలో లేఖనాలయందు అవగాహన ఉండదు. కాబట్టి ఆయా బోధకులు ఏం బోధించినా అదే నిజమని నమ్మి వాటిని గుడ్డిగా అనుసరిస్తున్నవారు కూడా ఉంటారు. అందువల్ల స్వప్రయోజనాలను ఆశించి ధుర్భోధలు బోధించే బోధకుల మాటలను నమ్మి అమాయకులైన అనేకమంది మోసపోతూ తమ కష్టార్జితాన్ని పోగొట్టుకొంటున్నారని వినికిడి. లేఖన పండితులైతే ఇట్టి బోధకుల్ని గూర్చి చెప్తూ... వీరి బోధలను నమ్మేవారు ప్రభువన్నట్లు గుడ్డివాడు గుడ్డివాడికి త్రోవచూపితే ఇద్దరు గుంటలో పడతారన్న లేఖనం గుర్తుచేస్తున్నారు. కాబట్టి ఇకపై అందరూ ఎరిగేందుకు **"ప్రతి బోధకుని బోధలను లేఖనాల ప్రకారం సరిచూస్తూ సామాన్యులకు సహితం అర్థమైయేట్లు వివరించ సంకల్పించాం. ఆయా బోధకుల ఫోటోలు, వారు ఛానల్లో బోధించే సమయం స్పష్టంగా ఇస్తూ వారి తప్పులను ఖండిస్తూ వివరిస్తాం."** అవి చదివి విశ్వాసులు దేవునిలో అనగా వాక్యంలో మాత్రమే బలపడి అట్టి ధుర్బోధకుల ఆటకట్టించాలి. వారిని వారి ధుర్బోధల్ని నిలబెట్టి ప్రశ్నించండి. అందుకు క్రైస్తవనాడు మీకెప్పుడు తగు సహాయం అందిస్తుంది. **"క్రైస్తవనాడు పాఠకులు ధుర్బోధకుల్ని ఎదిరించే క్రీస్తు పరిచారకులవాలన్నదే మా ఆకాంక్ష."** ఆంధ్రా అంతటా క్రైస్తవనాడుకు ఇప్పటికే ఎందరో అట్టివారు గలరు. ఇకపై మార్చి నెల నుంచి వరుసగా మన క్రైస్తవనాడులో వాటి వివరాలు, ఆయా బోధకుల ప్రజ్ఞాపాటవాలు, లోకచతురోక్తులతో అధికసమయం వారెలా వ్యర్థం చేస్తూ తమ పబ్బం గడుపుకొంటున్నారో చదవండి. దేవునికోసం మాత్రమే బ్రతకండి. మీ గురించి మీరే ప్రార్థించుకొనుట అలవర్చుకోండి. మీ ప్రార్థన దేవుడు తప్పక వింటారు. ఆయనకెటువంటి పక్షపాతం లేదని గ్రహించండి. ఎవరో ప్రార్థిస్తారని తద్వారా మీకేదో అయిపోతుందన్న భ్రమలో జీవించకండి. మీరు ప్రార్థన కోరే సమయానికి ఆ బోధకుడు లభ్యంకాకపోతే మిమ్మల్నెవరు కాపాడతారు? ఆలోచించండి. అందువల్ల మీరు అనుకున్న సమయమేదైనా, ప్రార్థించే అవసరమేదైనా, వినే దేవునినే మనం కలిగి ఉన్నామన్న సంగతి ప్రతిక్షణం గుర్తుంచుకోండి. ప్రార్థనకు జవాబిచ్చుట దేవుని ఇష్టం. మనకు ఏవి అవసరమో అవి మాత్రమే ఇచ్చే వారే మన కన్నతండ్రియైన దేవుడు. ప్రార్థించడం మీకు రాదనుకోకండి. మన హృదయాంతరంగాల్ని ఎరిగి మనల్ని గూర్చి ప్రార్థించి మనకు అవసరమైనవి తన ఇష్టప్రకారం ఇచ్చే దైవ కుమారుడైన క్రీస్తే మనకు తోడు. దేవుని కుమారుడైన యేసుక్రీస్తు ప్రభువే మన కోసం దేవుని నిరంతరం వేడుతున్నారని లేఖనాలయందు చూడగలుగుతున్నాం. కాబట్టి లేఖనాలను నమ్మండి. లేఖనాలయందు మాత్రమే బలపడండి.



బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను
పటాపంచలుగావించే.....దుర్భోధకులకు చెక్ పెట్టే....?!

'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా '


# మతభేద బోధలు మానాలి!

బైబిలునుబట్టి గాక హైందవ గ్రంథాలు, పుస్తకాలను బట్టి వాటిని క్రీస్తుకు అన్వర్తిస్తూ ఆయా ఆధ్యాత్మిక రచయితల్ని పొగడుతూ వారిని ప్రసన్నం చేసుకోనేందుకు ప్రయాసపడుతున్నవారు కొందరు. మరికొందరైతే ఆయా గ్రంథాలు, పుస్తకాల్లోనున్నది వారికి అర్థంకాలేదని (వీరికేదో అర్థమైనట్లు!), అర్థమైతే వారందరూ క్రీస్తుని ఎపుడో అంగీకరించేవారని భ్రమపడుతూ అనేకుల్ని భ్రమపరుస్తూ తమ పబ్బం గడుపుకుంటారు.

పై రెండు కోవలవారికి అసలు బైబిలే అర్థంకాలేదని బైబిలు లేఖనాల్లో పట్టున్నవారు చెబుతుంటారు. బైబిలు చెబుతూ తద్వారా తమ బ్రతుకులను వెల్లదీస్తున్న వీరు ముందుగా బైబిలు ఎరుగుటకు ప్రయత్నించాలంటున్నారు. దేవుడు అందరికీ దేవుడు. అట్టి దేవున్ని తెలిపే గ్రంథం బైబిలన్న నమ్మకం వీరికుంటే... అర్థమైతే అందున్న దేవునినే అందరికీ బయల్పరచవచ్చు. అందుకు వేరే వాటి జోలికెళ్లక్కరలేదంటున్నారు. అలా వెళ్తే దేవుడు బైబిల్లో ఏదో వ్రాయించుట మరచాడని, అందువల్లే బైబిల్లో లేనిది ఇతర వాటిలో ఉందన్న అనుమానానికి తెరతీసినట్లేనన్నది లేఖనాల్లో పట్టున్న వారి వాదన. అలా మరచుటే నిజమైతే దేవునికి మతిమరపు ఉన్నట్లే గదా! మతిమరపు ఉన్నవాడు దేవుడెట్లవగలడు? అన్న ప్రశ్న ఉత్పన్నమవక మానదు. కాబట్టి సంపూర్ణంగా దేవుని తెలియజేసే గ్రంథమైన బైబిలును బట్టే... అందున్న లేఖన గూఢార్థాలను గ్రహించి బోధించుటను బట్టే దేవుని ఎవరికైనా 'సుళువుగా' తెలుపగలరని చెబుతున్నారు. ఇందుకు విరుద్ధంగా ఎవరూ బోధించినా అది రాజ్యాంగ విరుద్ధము కూడా అంటున్నారు. అందువల్లే అనేకచోట్ల మతభేదాలు పుడుతున్నాయి. తద్వారా అనేక అల్లర్లు చెలరేగుతున్నాయి. ఎందరో అమాయకులు ఇబ్బందుల పాలవుతున్నారు.

**★ .... జ్ఞానమని అబద్ధముగా చెప్పబడిన విపరీతవాదములకును దూరముగా ఉండుము.**

పై వాక్యము అట్టి మతభేద బోధకులకు ఓ హెచ్చరికని గుర్తించాలి. ఎందుకంటే 'పిలువబడిన వారికే క్రీస్తు దేవుని శక్తియును జ్ఞానమునైయున్నాడు' అని దేవుడు బైబిల్లో మరోచోట వ్రాయించారు. పిలువబడిన మనకు క్రీస్తు దేవునిశక్తియును జ్ఞానమునైయున్నాడు. అట్టి మతబేధ బోధకులు క్రీస్తును దేవుని శక్తి జ్ఞానముగా భావించుట లేదనే వారి ప్రవర్తన బోధలను బట్టి ఎవరికైనా సుళువుగా తెలుస్తుంది. అట్టివారు ఇప్పటికైనా మారాలి! అలాంటి బోధలతో మునుపు ఎందరో దెబ్బలు తిన్నారు. కోర్టులకీడ్వబడ్డారు, శిక్షించబడ్డారు. ఇకపై అలా ఎవరూ బాధలు పడరాదన్నదే క్రైస్తవనాడు ఆశ! ఆశపడే ప్రాణాన్ని తృప్తి పరుస్తానన్న దేవుని వాక్యమే మాకు బలం. అందుకు 'దేవునికి స్తోత్రము'.




## సేవన్నది ఒకప్పుడేనా..? ఇప్పుడు లేదా...?!

కొండల్లోను, కోనల్లోను, అడవుల్లోను, గ్రామాల్లోను, రవాణా సదుపాయిల్లేని ప్రాంతాల్లోను క్రీస్తునెరుగని వారికి 'సువార్త' చెప్పి... సహకరించేది మీ జీవితాల్లో ఒకప్పటిదేనా? లేక ఇప్పుడూ ఉందా?

అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ ఉండాలి. జీవితాంతం వరకు మన బ్రతుకుల్లో అట్టి పరిచర్య కన్పడాలి. అలా ఉన్నవారే క్రీస్తు పరిచారకులు. అప్పటి సేవనుబట్టి దేవుడిచ్చిన దాంతో ఇప్పుడు విలాసాలు వెలగబెట్టువారు దేవుని ఆశను అడియాశగా మార్చినవారే. ఇది అనేకమంది లేఖనపండితుల మాట! చెవినబెట్టి ఆచరించండి. మరింత దీవెనకు పాత్రులవండి. దేవుడిచ్చిన దాంతో సేవ చేయక దోచుకున్నవారు, దాచుకున్నవారు లోకంలో సాక్ష్యం పోగొట్టుకొని నశించుట చూచాం. కాబట్టి దైవచిత్తానికి వ్యతిరేకులై దైవోగ్రతకు పాత్రులవకండి. జాగ్రత్త సుమా.

## ఆలివ్ ఆయిల్ ఉపయోగాలు

❍ ఆలివ్ ఆయిల్ చర్మంలోకి త్వరగా ఇంకుతుంది. కాబట్టి ఫలితం కూడా త్వరగా కనిపిస్తుంది. ఆలివ్ ఆయిల్‌తో మసాజ్ చేయడం వల్ల చిన్న చిన్న నొప్పులు తగ్గుతాయి. దీనిని యూరోపియన్ దేశాలలో వందల ఏళ్లుగా వాడుతున్నారు కూడా.

❍ రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్‌లో అంతే మోతాదు చక్కెర కలిపి ముఖం, మెడ, చేతులకు పట్టించి వలయాకారంగా రుద్దుతూ పది నిమిసాల సేపు మర్ధన చేయాలి. ఇది మృతకణాలను తొలగించడంతో పాటు చర్మానికి పోషణనిస్తుంది.

❍ ఒక టీ స్పూన్ ఆలివ్ ఆయిల్‌లో అంతే మోతాదులో ఉప్పు కలిపి పెదవులకు రాసి సున్నితంగా మర్దన చేయాలి. ఇలా చేయడం వల్ల పొడిబారిన చర్మం సన్నగా పొట్టులా రాలిపోతుంది. పెదవులు చలికి గట్టిపడి పగుళ్లు రాకుండా ఉంటాయి.

❍ చలి కాలంలో వారానికి ఒక రోజు ఆలివ్ ఆయిల్‌ను ఒంటికి పట్టించి మర్దన చేసి ఒక గంట తర్వాత స్నానం చేస్తే మరే ఇతర సౌందర్య చికిత్సలు చేయాల్సిన అవసరం ఉండదు. ఒళ్లునొప్పులుగా, బద్ధకంగా ఉన్నప్పుడు కూడా గోరు వెచ్చని ఆలివ్ ఆయిల్‌తో మసాజ్ చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

❍ ఇది చర్మ లావణ్యాన్ని పెంచడం మాత్రమే కాకుండా శరీరం లోపలి కీళ్లవాతం లాంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది.

## టిప్స్

➠ పచ్చిమిర్చి ఎక్కువగా ఉన్నప్పుడు.. బాగా ఎండబెట్టి పొడి చేయండి. ఈ పొడిని వంటకాల్లో వాడితే.. పదార్థాలు మంచి రుచిగా ఉంటాయి.


➠ ఫ్లాస్క్‌లో టీ మరకలు పోవాలంటే.. మూడువంతుల గోరువెచ్చని నీళ్లు, ఒకవంతు బేకింగ్‌సోడాలో ముంచిన స్పాంజ్‌ని ఒక మూలగా పెడితే సరి.

➠ స్వీట్‌కార్న్‌ని ఉడికించేటప్పుడు అర చెంచా పంచదార కూడా వేస్తే రుచి బాగుంటుంది.

➠ సుగంధద్రవ్యాలను వెలుతురు తగలకుండా చల్లగా ఉండే ప్రదేశాల్లో నిల్వ ఉంచితే ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



❖ మానవ మెదడులో 70 ఏళ్లకాలంలో కోటి కోట్ల బిట్స్ సమాచారం నిల్వచేయొచ్చు. ఇది ఐదు లక్షల బ్రిటానికా ఎన్‌సైక్లోపీడియాలకు సమానం.

❖ ఆడవాళ్లతో పోల్చితే మగవాళ్లు చిన్న అక్షరాలను బాగా చదవగలరు. పురుషులకంటే స్త్రీలు చిన్న శబ్దాలను బాగా వినగలరు.

❖ పందుల శరీరనిర్మాణం దృష్ట్యా అవి తల పూర్తిగా పైకెత్తి చూడడం అసాధ్యం.



❖ అమెరికా అధ్యక్షుల్లో గడ్డం ఉన్నవారంతా రిపబ్లికన్‌లే.

❖ కిల్లర్‌వేల్ నీటి ఉపరితలానికి వచ్చినప్పుడు దాని గుండె నిమిషానికి 60 సార్లు కొట్టుకుంటుంది. అదే అడుగుభాగాన ఆ రేటు నిమిషానికి 30.



❖ 'తనను తాను ఓ నాయకుడిగా భావించుకునే దురహంకార పూరిత దుందుడుకు పిల్లాడు'.... హిట్లర్ మూడో తరగతి చదువుతున్నప్పుడు అతని గురించి టీచర్ ఇచ్చిన రిపోర్ట్ ఇది.

❖ కుడిచేతి వాటం వాళ్ల కన్నా ఎడమచేతి వాటం వారు క్రీడల్లో చురుగ్గా ఉంటారు.

❖ పూర్తి గుడ్డిదైపోయిన ఊసరవెల్లి కూడా తన పరిసరాల రంగులను గుర్తించగలదు.


❖ ప్రవహిస్తున్న నీటిని గొర్రెలు తాగవు.

❖ ఎలుకలు తమ సంతతిని చాలా వేగంగా పెంపొందిస్తాయి. రెండు ఎలుకలు ఏడాదిన్నరకాలంలో పదిలక్షల ఎలుకలను వృద్ధిచేస్తాయి.



❖ ఇంద్రధనస్సు ఎప్పుడూ సూర్యుడికి అభిముఖంగానే ఏర్పడుతుంది.

❖ ఏనుగు తన తొండంతో దాదాపు తొమ్మిది లీటర్ల నీటిని పట్టుకోగలదు.



# సేవకులెవరు?

ప్రియులారా! నేటి దినాల్లో అనేకులు సేవకులుగా మనకి కనబడుతుంటారు. అయితే సేవ అంటే ఏమిటో తెలియని వారు కూడా సేవకుల అవతారమెత్తుతున్నారని ఎక్కువగా వినబడుతుంది. సేవకొచ్చిన వారెవరికైనా ఉండవలసిన ముఖ్య లక్షణాల్లో తగ్గింపు ధోరణి ఒకటి. అన్నిటికంటే ప్రముఖ్యమైనది వారు బైబిలును సంపూర్ణంగా ఎరుగుటకు ఇష్టపడాలి. దినదినం వాక్యంలో బలంగా ఎదగాలి. దీనికి అంతం అంటూ ఉంటే అది మన జీవితాలకు భూమిపై ముగింపు రోజు మాత్రమేనని గ్రహించాలి. నేడు ఎందరో సేవకులకు అసలు బైబిలులో కనీస జ్ఞానం కూడా ఉన్నట్లు అగుపడదనిపిస్తుంది. ఎందుకంటే ప్రభువు తన గ్రంథంలో తనను గూర్చిన విషయమేదైనా ఒకేచోట చెప్పలేదు. కొంత ఒకచోట ఇంకొంత మరోచోట చెప్పారు. మిడి మిడి జ్ఞానంగల సేవకులెందరో వాటిని సంపూర్ణంగా ఎరుగక ఏదో ఒకచోట ఉన్న వచనాన్ని చదివి బోధించేస్తారు. అదే వచనానికి సంబంధించిన సంపూర్ణ వివరణ ఇచ్చు వచనాలు ఇంకెక్కడున్నాయో వెదకరు. అందువల్ల వారు బోధించినది అసంపూర్ణంగా ఉంటూ అనేక సందేహాలకు తావిస్తుంటుంది. దానిలో సందేహమెవరైనా అడిగితే ఠక్కున వారిచ్చే సమాధానం ' అలా అడుగకూడదు బ్రదర్ ' అంటుంటారట! కొందరైతే ప్రార్థన చెయ్యండి అదే తెలుస్తుందని వింతగా జావాబిస్తారట! అదే నిజమైతే బైబిలు చదువుటెందుకు. ప్రార్థిస్తే మనకు అన్ని దేవుడే చెప్తాడుగా! మన ఎదురుగా వాక్యరూపాన బైబిలు ఉండగా అది చదివి గ్రహించక ప్రార్థన చెయ్యమనడం చోద్యంగానే అన్పిస్తుంది. మన హృదయాల్లో వాక్యాని (యేసుక్రీస్తు) కి చోటివాలి. అపుడు పరిశుద్ధాత్ముడే వాక్యంలో గల అనేక విషయాలను మనకు సునాయాసంగా నేర్పగలరు. అందుకోసం ప్రార్థన చేయాలి. అది దేవునికి ఇష్టం. అది దేవుని చిత్తం. మనకు అతీతమైన మన బ్రతుకు సంగతులను గూర్చి ప్రార్థిస్తూ, మన పరిధిలోనున్న వాటిని మనమే చక్కబెట్టుకోవాలి. అట్టివారిని దేవుడు తన సేవలో బహు బలంగా వాడుకొంటారు. బైబిలును, అందున్న దైవ ఉద్దేశ్యాలను ఎరుగుటకు దానిని మనం పూర్ణమనస్సుతో చదివి గ్రహించవలసిందే. అందుకోసం మనయెడల సమస్తము చేయగల దేవునికి ప్రార్థించాలి. అటువంటి ఆసక్తి ఉన్నవారి యెడల దేవుడే కృపచూపి తన జ్ఞానంలో మరింత లోతైన విషయాలను తెలియజేసేందుకు జ్ఞానంగలవారి యొద్దకు నడిపిస్తారు. ఇది నేడు లోకంలో ఉన్న బైబిలు గ్రహించి బోధిస్తున్న వారెందరికో అనుభవమే. సేవకులలో కొందరు దర్శనమొచ్చింది అంటారు. కొందరు దేవుడు మాట్లాడారంటారు. ఇంకొందరు ఆత్మ వచ్చిందని పిచ్చిపిచ్చి కేకలు వేస్తుంటారు. ఆ సమయంలో వారేం మాట్లాడతారో ఎవరికీ అర్థంకాదు. దాన్ని చూసిన 'అమాయక క్రైస్తవభక్తులు' వారు దేవునితో మాట్లాడుతున్నారని భ్రమపడతారు. వారిని గొప్ప దైవభక్తులుగా కొలచి తమకున్నదంతా వారికి దోచిపెడుతుంటారు.

ప్రియులారా! మీకొక విన్నపం... క్రైస్తవనాడు సేవకుల మంచిని గూర్చి మరియు వారు చేయు మోసపుమాటలగారడీని గూర్చి 'లేఖనాల ప్రకారం' వివరిస్తుంది. చదివి గ్రహించి లేఖనప్రకారం జీవించువారిని మరెక్కువ సన్మానానికి పాత్రులని ఎంచి, సన్మానించండి. లేఖనాలకు భిన్నంగా సేవకులెవరైనా కనబడితే నిలబెట్టి ప్రశ్నించి సరిచేయండి. క్రీస్తునందు మనకు అదే ఆశీర్వాద కారణాల్లో ఒకటని గ్రహించండి. అంతేగాని సేవకుల్ని ఏమైనా అంటే శాపాలు వస్తాయి అనే భ్రమలో ఉండకండి. వారిని ఖండించి, బుద్ధి చెప్పమని బైబిలే చెప్తుందని మీరెరగండి. నిజ సేవకుల్ని అంటే మీకేమైనా అవుతుంది అనుటలో అర్థముంది గాని సేవాముసుగులో దేశాలు పట్టి తిరుగుతున్న ధనవంతులైన వారు, వారి ఇండ్లదగ్గరే మకాం వేసేవారు సేవకులెలా అవుతారు? ఆలోచించండి! మీ దగ్గరకొచ్చే సేవకుల్ని సేవాభారం ఉన్నవారా? కారా? అన్న విషయం మీరు చాలా సులువుగా పరీక్షించి తెలుసుకోవచ్చు. అలా తెలుసుకోవాలంటే మీరు బైబిలును 'ఆదివారం పుస్తకం'గా మాత్రమే చూడొద్దు. **'బైబిలు నిత్యం మనల్ని నడిపించు దేవుని శక్తి'**యని గ్రహించి దినదినం దానిలో ఎదగాలి. అప్పుడే దేవుని ఆశీర్వాదాలు దానంతట అవే వచ్చి మన తలుపు తడతాయి. మనల్ని బట్టి అనేకులు మనలా ఆలోచించువారుగా తయారయిమాట్లాడుతున్నారా? లేక మీ కుటుంబ విషయాలతో ఆనందంగా మిమ్ముసు మభ్యపెట్టి 'తమపని' తాము జరుపుకొని వెళుతున్నారా? అనేది మీరందరు గ్రహించవలసిన అతి ప్రాముఖ్యమైన సంగతి. దీనిని బట్టే సేవకుల లక్షణాలను మీరు సులువుగా తెలుసుకోగలరు. మిమ్మును మీ కుటుంబాన్ని పొగడు వారు సేవకులెలా అవుతారు. మనందరము పొగడవలసింది, కీర్తించవలసింది, ఎరుగవలసింది తండ్రియైన దేవునిని, ఆయన అద్వితీయ కుమారులైన యేసుక్రీస్తుని మాత్రమే. ధనవంతులైన వారింటికే వెళ్లువారు అధికంగా కనబడతారని, బీదలను పట్టించు కొననివారు అధికులని ఆంధ్రా అంతటా ఎందరో విశ్వాసులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఈ పరిస్థితి మరాలి. **సేవకులైనవారెవరైనా అందర్ని సమదృష్టితో చూడాలి. అందరి యెడల ప్రేమను కనబర్చాలి. వారెళ్ళిన ఇంటివారికి క్రీస్తును గూర్చి బోధించాలి. ఆ మాటలే విశ్వాసులైన వారి యెడల కృప చూపుతాయి.** తరువాత మాత్రమే వారి క్షేమ సమాచారములకొరకు విచారించి, అక్కరతలకొరకు విజ్ఞాపన చెయ్యాలి. ఆలాగున ఎవరు చేస్తారో వారు సేవకులనబడుదురని బైబిలునందున్న వచనాలనబట్టి ఎందరో పండితులు సెలవిస్తున్నారు. ప్రియమైన విశ్వాసులూ! **మీకు తెలిసిన సేవకులు ఎంతసేపూ లోకంలో ఉన్నవాటిని గూర్చియే మీతో మాట్లాడుతున్నారా? లేక లోకాలకు కర్తయైన దేవుని గూర్చి మాట్లాడుతున్నారా**యని మీకై మీరు ఆలోచించుకొని జాగ్రత్తపడి, ప్రభువును వేడండి. ఎంతో జాగ్రత్తగా మన బ్రతుకులను క్రీస్తునందు గడపవలసిన రోజుల్లో మనమున్నామూ జాగ్రత్త సుమా!

## ఎవరైనా మీ బైబిలు లో తప్పులున్నాయంటే... తగు జవాబులతో వివరించి ఒప్పించాలి. అంతేగాని, మీ గ్రంథాల్లోనూ తప్పులున్నాయనుట భ్రష్టత్వానికి పరాకాష్ట!

మన కుటుంబీకుల ప్రవర్తనల్లో ఎవరైనా పొరబాట్లున్నట్లు భావించి మనకు తెలిపితే అవి సద్విమర్శలుగా స్వీకరించాలి. అందుకు తగ్గ వివరణతో ఆయా ప్రవర్తనల్లో చెడు లేకుంటే లేదని చెప్పాలి. వారు అపోహపడ్డారని నిరూపించగలగాలి. అది సంస్కారుల లక్షణం. అంతేగాని వారిని పట్టుకొని మీలోను, మీ కుటుంబీకుల్లోను అంతకు మించిన పొరబాట్లున్నాయి అని ఎదురు చెప్పుట కుసంస్కారం. వారికి అది కోపోద్రేకాన్ని కల్గిస్తుందేగాని మనయెడల సద్భావం కల్గించదన్నది ఎరుగుటయే విజ్ఞుల లక్షణం. మనల్ని ప్రశ్నించిన ఎదుటివారిని చిరునవ్వుతో పలుకరించి మన కుటుంబ సాక్ష్యాన్ని నిరూపించుకొనుటే శ్రేయస్కరం. నిరూపించుటకు మన సాక్ష్యం లోకంలో బాగుండాలి. ఎప్పుడూ అలా ఆలోచించండి! బైబిల్లో తప్పులున్నాయంటే వారు ప్రశ్నించే వాటిని విని తగు వివరణ ఇవ్వాలి. బైబిల్లో వ్రాయబడి ప్రపంచానికి తెలియబడుతున్న తండ్రియైన దేవునిలోను, మన ప్రభువైన యేసుక్రీస్తులోను ఎటువంటి తప్పులు లేవుగా! వారి మహోన్నతత్వం వివరించుటకు సంకోచమెందుకు? బైబిలు చదువని వారికి, చదివింది గ్రహించని వారికి అన్నీ సంకోచాలే. కాబట్టి వారు చెప్పలేరు. 'క్రైస్తవనాడు' పాఠకులు అలా కారాదనే మా ఆకాంక్ష. అందుకోసమే బైబిల్లో గల అనేక సంగతులను వివరించుటకై క్రైస్తవనాడు మొదట్నుంచీ బహు సంతోషంతో సంకల్పించింది. ఆ సంకల్పాన్ని సంపూర్ణంగా నెరవేర్చుకోవాలంటే యేసు దగ్గరకే వెళ్లాలని మత్తయి 11:28లో చూడగలం. అందుకే ప్రతి ప్రశ్నకు యేసు (వాక్యం) నొద్దకు 'క్రైస్తవనాడు' వెళ్తుంది. 'నా దగ్గరకు వచ్చి నేర్చుకొనుడి' అని యేసుక్రీస్తువారే అభయమిచ్చారు. బైబిలు చదువుతూ ధ్యానిస్తుండగా గ్రహింపును ఇచ్చేది ఆయనే. అది మా యెడలనూ నెరవేరుస్తున్న 'దేవునికి స్తోత్రము'.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు ఫలం - నిష్ఫలం

అతడు పైకి సౌమ్యంగా కనిపిస్తాడు. చూపుల లోతులు చూస్తే మాత్రం, అండ పిండ బ్రహ్మాండాలను అరచేతిలో ఇముడ్చుకున్నాడా అనిపిస్తుంది. ఒకరోజు, చుట్టూ గుమిగూడిన జనానికి ఓ కథ చెప్పాడు.

గింజలు చల్లడానికి వెళ్ళిన రైతుకథ. దారిపక్కన పడ్డగింజలు పక్షుల పాలయ్యాయి. మట్టిలోతుగా లేని రాతినేల మీద పడ్డని వేరు లోతుగా పారక మొలిచినట్లే మొలిచి సూర్యరశ్మివేడికి వాడిపోయి, ఎండిపోయాయి. ముళ్ళ మొక్కల్లో పడ్డ వాటిని అవి పెరగనివ్వలేదు.కొన్ని గింజలు మాత్రంసారవంతమైన నేల మీదపడ్డాయి. కుప్పలు తెప్పలుగా పండింది పంట.

ఎవరికిఎంతవరకు అర్థమైందో గానీ, శిష్యులకు మాత్రంఅంతరార్థం అయనే విప్పి చెప్పాడు.రైతు, దైవ వార్తాహరుడు. గింజలు దైవసందేశాలు. గింజలు పడ్డ స్థలాలు మానవ హృదయాలు.కొందరు దారిన పోతూ విన్నట్టుగా వింటారు. దుష్ట స్నేహితులనే పక్షులు ఆ మాటలను నాటుకోనివ్వవు. కొందరు సందేశాలు వింటారు. మెచ్చుకుంటారు. ఇకనుండి మంచిగా ఉంటామని నిర్ణయించుకుంటారు. మాటలు నాటుకున్నా మట్టిలో లోతులేక వేరు పారదు. మరొక రకం మనుషులుంటారు. స్వామివారి సందేశాలు వింటారు. అవతలకు వెళ్ళగానే సంసార సాగరం వారిని ముంచేస్తుంది. ముళ్ళ మొక్కల్లోపడతారు.మత్తుగా పడుకునే గొంగళి పురుగులు చిరిగిన కోట్లున్న కోటీశ్వరరావులు. వీపున పాపాల మూటలున్న వీరేశ్వరరావులు. యోగీశ్వరుల్లా నటించే జోగీశ్వవరరావులు. నిరువయోగంగా చనిపోయే నీరేశ్వరరావులు. ముళ్ళ పొదలు మొక్కల్ని తొక్కేస్తాయి. సత్యసందేశాలకు సత్ఫలితాలు శూన్యం.

ఇక ఉత్తములుంటారు సుసందేశాలు సూటిగా నాటుకుంటాయి. బ్రతుకు బాటను మార్చుకుంటారు. కుంచెడు మంచి మాటల గింజలు సంచుల కొద్దీ ధాన్యాన్ని పండిస్తాయి. ముప్పయి, అరవై, నూరంతల పంట, సత్సందేశాలు కొందరికి ఫలం. కొందరికి నిష్ఫలం.

ఈలోకోత్తర సందేశాన్ని అందించిన వాడు యేసుక్రీస్తు చిన్నరైతన్న సౌమ్యంలో చిదంబర రహస్యాలు. ఇందులో పాపపుణ్యాల ప్రసక్తి ఉంది. నీతిమాటల లోతులున్నాయి. ఇలాంటి బోధలు కోకొల్లలుగా ఉన్న పుస్తకం బైబిల్లో భాగమైన 'కొత్త నిబంధన' గ్రంథం. క్రైస్తవేతరులకు చక్కగా బోధపడే సులభశైలిలో వెలువడింది. 564 పేజీలు, పోస్టుకార్డు మీద వ్రాస్తే చాలు, మీ చిరునామాకు ఉచితంగా పంపిస్తాం.

నిరీక్షణ

ఇదీ అడ్రసు
పోస్టుబాక్స్ నెం.608,సీతమ్మధార,
విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

**లోకోక్తులు**

- తెలివిగలవారు ఎప్పుడూ ఇతరుల వైఫల్యాలనుంచే విజయాన్ని పొందుతారు. - నెపోలియన్.
- చాలామంది సలహాలు పొందుతారు కానీ వివేకవంతులే వాటినుంచి ప్రయోజనం పొందుతారు. - సర్వేపల్లి రాధాకృష్ణ.
- ఓడిపోతామనే భయంతో అసలు ప్రయత్నమే చేయకపోవడంకన్నా ప్రయత్నించి ఓడిపోవడం మేలు.



*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 18-441/5, Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili, Old dairy farm (Po), Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Prema Samajam Lane, Dabagardens, Visakhapatnam - 20*